జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 06 విశాఖపట్నం మంగళవారం 29 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్ట్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# భావితరాలకు చదువే సంపద..

## ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి



చిత్తూరు : భావితరాలకు చదువే సంపదగా భావించామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నగిరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తొలుత సిఎం హెూదాలో నగిరికి విచ్చేసిన సి ఎం కు ఆపార్టీ నేతలు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నగిరిలో 31 కోట్ల ఖర్చుతో చేపట్టనున్న పలు నిర్మాణాలకు జగన్ శిలా ఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ భావి తరాలకు చదువే సంపద గా భావించామని చదువుల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నారు. 4 ఏళ్లలో విద్య కోసం 69 వేల 289 కోట్లు ఖర్చు చేశామన్నారు. విద్యా దీవెన లబ్ధి పొందిన విద్యార్థుల తల్లి తండ్రులు కళాశాలలకు వెళ్లాలని సూచించారు. అక్కడ అక్రమాలు వుంటే 1902 కి పిర్యాదు చేయండి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యారంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని,3 వ తరగతి నుండే సబ్జెక్టు కు ఒక ఉపాధ్యాయుడిని నియమించామన్నారు. రాష్ట్రంలో 31 వేల తరగతి గదుల్లో డిజిటలైజ్ చేశామని, మరో 33 వేల తరగతి గదులు సన్నద్ధం చేస్తున్నామన్నారు. 8 వ తరగతి నుండి విద్యార్థులకు ట్యాబ్ లు ఇస్తున్నామని , సి బి ఎస్ ఈ సిలబస్ ను ప్రారంభించి విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలు పెంపొంది స్తున్నామన్నారు. గోరుముద్ద లో పెను మార్పులు తెచ్చామని, అంగన్ వాడి లో పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విదేశీ విద్య అందని ద్రాక్ష కాకూడదని గుర్తింపు పొందిన టాప్ 50 యూనివర్సిటీలు 350 కళాశాలల్లో సీటు సాధించిన విద్యార్థికి రూ. 1 కోటి 25 లక్షల వరకు చెల్లిస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది వుంటే అందరినీ చదివించండి సాయం అందిస్తామని, 4 ఏళ్లలో 69 వేల 296 కోట్లు చదువుల కోసం ఖర్చు చేశామని చెప్పారు.

### పాఠశాలలో సెల్ పోన్లు నిషేధం

ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో మొబైల్ ఫోన్లపై నిషేధం విధించింది. పాఠశాలలకు విద్యార్థులు ఫోన్లను తీసుకురాకుండా ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయులు సైతం తమ ఫోన్లను తరగతి గదుల్లోకి తీసుకురాకూడదని ఆదేశించింది. తరగతి గదులకు వెళ్లే ముందు ఉపాధ్యాయులు తన ఫోన్లను ప్రధానోపాధ్యాయుడికి అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. బోధనకు ఎలాంటి ఆటంకం రాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఉపాధ్యాయ సంఘాలు, ఇతర వర్గాలతో చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. నిబంధనలు ఉల్లంఘించే ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# అంగన్‌వాడీల కొత్త రూపు..

## ప్రతి కేంద్రానికి రూ.2 లక్షలతో మెరుగులు



అమరావతి, : రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టింది. ఇప్పటికే నాడు – నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, మరమ్మతులు చేపట్టిన ప్రభుత్వం, దానికి అవసరమైన నిధులను కేటాయిస్తోంది. ఇదే సమయంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సమగ్రమైన పోషకాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో కూడిన పోషకాహారాన్ని చిన్నారులకు అందిస్తూ వారి ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తోంది. మరోవైపు చిన్నారులకు డిజిటల్ విధానంలో బోధన సాగించేలా చర్యలు తీసుకున్నారు. రకరకాల ఆటబొమ్మలతో ఆంగ్లంపై చిన్నారులు పట్టు సాధించేలా ప్రత్యేక కరిక్యులమ్‌ను రూపొందించి అమలు చేస్తోంది. చిన్నారుల ఆట, పాటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్లే గ్రౌండ్స్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. ముఖ్యంగా అంగన్ వాడీ కేంద్రాల ఆధునీకరణ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం రాష్ట్రంలోని 257 ఐసీడీఎస్ ప్రాజెక్టల పరిధిలోని 55 వేల 607 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధునిక వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న 21,197 అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించేందుకు గత బడ్జెట్‌లో రూ. 545 కోట్లను కేటాయించింది. వాటిలో ఇప్పటికే రూ. 205 కోట్లకు పైగా నిధులను విడుదల చేసి పనులు వేగంగా సాగేలా చర్యలు తీసుకుంది. ప్రతి కేంద్రానికి మరమ్మతుల నిమిత్తం రూ. 2 లక్షలను మంజూరు చేసి వాటిని పూర్తిగా ఆధునీకరించింది. ఇక సొంత భవనాలు కలిగిన 10,472 అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, ఫ్యాన్లు, ఇతర ఉపకరణాలను ఇప్పటికే అందించింది. ఇక అద్దె కేంద్రాల్లో సాగుతున్న 23,758 అంగన్‌వాడీ కేంద్రాలను ఇటీవలె అద్దె మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుని అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో గతంలో ఇరుకు గదుల్లో ఉన్న ఈ ప్రైవేటు కేంద్రాలు ఇప్పుడు కొంత విశాల భవనాల్లోకి మారాయి. దీంతో చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బోధన సాగించే అవకాశం అంగన్‌వాడీలకు లభించింది. మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 15 వేల నుంచి ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా రూ. 20 వేలు వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ. 10 నుంచి రూ. 15 వేలు ఖర్చు చేసింది.

# ఎన్నాళ్లీ దారుణం..

## ఓ వైపు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ.. దళితుల రాతలు మాత్రం మారటం లేదు



మహారాష్ట్ర: ఓవైపు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ దూసుకుపోతుంటే.. దేశంలోని దళితుల రాతలు మాత్రం మారడం లేదు. వీరిపై ఇంకా అరాచకాలు జరుగుతూనే ఉన్నాయి. అగ్రవర్ణాల వాళ్లు వీరిని చిత్రహింసలకు గురి చేస్తూనే ఉన్నారు. కారణాలు లేకుండానే.. వారిపై పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారు. తోటి మనిషే కదా అని మానవత్వం కూడా లేకుండా.. రాక్షసుల్లా దళితులపై దారుణాలకు ఒడిగడుతున్నారు. ఇప్పుడు మహారాష్ట్రలోనూ అలాంటి ఘోరమే వెలుగు చూసింది. ఏ పాపం చేయకపోయినా.. నలుగురు దళిత యువకుల్ని కొందరు చితకబాదారు. తలక్రిందులుగా కట్టేసి.. దారుణంగా హింసించారు. ఆ వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా శ్రీరామ్‌పుర్ తాలుక పరిధి హరేగాన్‌లో సడెన్‌గా మేకలు, పావురాలు మాయమవ్వడం ప్రారంభమైంది. వీటిని ఎవరైనా దొంగలిస్తున్నారా? లేక స్వయంగా అవే తప్పిపోతున్నాయా? అనే విషయం అంతుచిక్కలేదు. అయితే.. ఒక వ్యక్తికి మాత్రం తమ ఇంటి పక్కనే నివాసం ఉంటున్న దళిత యువకులపై అనుమానం వచ్చింది. ఇదే విషయాన్ని కొంతమందితో అతడు పంచుకున్నాడు. దీంతో.. వాళ్లందరూ కలిసి ఆ దళిత యువకులకు తగిన బుద్ధి చెప్పాలని వాళ్లు అనుకున్నారు.

# ఆధార్ కార్డు- ఓటర్ కార్డు అనుసంధానం..


## ఈసీకి చంద్రబాబు ప్రతిపాదన



అమరావతి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కేంద్ర ఎన్నికల సంఘానికి సరికొత్త ప్రతిపాదన పెట్టారు. ఆధార్ కార్డును ఓటర్ కార్డును అనుసంధానించాలని ఆయన ఈసీని కోరారు. ఏపీలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీ వెళ్లి ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆధార్ కార్డును ఓటర్ కార్డును అనుసంధానించాలని ఆయన ఈసీకి ప్రతిపాదించారు. వచ్చే ఎన్నికల్లో ఆధార్ కార్డును ఓటర్ కార్డును అనుసంధానిస్తే తాను సంతోషిస్తానని మీడియాతో చంద్రబాబు అన్నారు. తద్వారా పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని, నకిలీ ఓట్లను నిరోధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల వ్యవస్థకు సాంకేతికతను వినియోగించుకోవాలని చంద్రబాబు అన్నారు. (మిగతా 7లో..)

## కులసంఘాల జోక్యంతో.... కునారిల్లుతున్న విద్యా వ్యవస్థ

(వివరాలు 2లో..)




# సెప్టెంబర్ 2న 'ఆదిత్య ఎల్-1' ప్రయోగం

## శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ-సీ57 ద్వారా ప్రయోగం




తిరుపతి : 'చంద్రయాన్-3' విజయంతో.. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో).. సూర్యుడిపై ప్రయోగానికి సిద్ధమైంది. 'ఆదిత్య ఎల్-1' ప్రయోగ తేదీని ఈ మేరకు ప్రకటించింది. సెప్టెంబర్ 2న ఉదయం 11.50 గంటలకు ఆదిత్య ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఇస్రో ట్వీట్ చేసింది. "సూర్యుడిపై అధ్యయనం చేయడానికి అంతరిక్ష ఆధారిత తొలి భారతీయ అబ్జర్వేటరీ ఆదిత్య ఎల్-1 ప్రయోనికి సిద్ధమైంది. శ్రీహరి కోట నుంచి సెప్టెంబర్ 2న 11.50కి పీఎస్ఎల్వీ-సీ57 ప్రయోగం చేపట్టనున్నాం" అని తెలిపింది. శ్రీహరికోట నుంచి జరిగే ప్రయోగాన్ని లాంచింగ్ వ్యూ గ్యాలరీ నుంచి వీక్షించేందుకు ప్రజలను ఆహ్వానించింది. ఇందుకోసం వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. రేపటి (ఆగస్టు 29) నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయని తెలిపింది.

# సినీ, రాజకీయ రంగాల్లో విశ్వవిఖ్యాతుడు 'ఎన్టీఆర్': రాష్ట్రపతి

## ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల సందర్భంగా రాష్ట్రపతి



ఢిల్లీ: సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ విశ్వవిఖ్యాతుడని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ.100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి విడుదల చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ భారతీయ సినిమా చరిత్రలో నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) ఎంతో ప్రత్యేకమన్నారు. రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. భారత చలనచిత్ర రంగం పురోగతిలో ఎన్టీఆర్ పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. కృష్ణుడు, రాముడు వంటి పాత్రలతో ఆయన ప్రజల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేవుళ్ల రూపాలను ప్రజలు ఎన్టీఆర్ లో చూసుకున్నారని అన్నారు. రాజకీయాల్లో సైతం ఎన్టీఆర్ ప్రత్యేకతను చాటుకున్నారని చెప్పారు. పేద ప్రజల ఉన్నతి కోసం ఆయన తపించారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, తెదేపా అధినేత చంద్రబాబు, భాజపా ఏపీ అధ్యక్షురాలు, ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణతో పాటు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరయ్యారు.

### కులసంఘాల జోక్యంతో....

# కునారిల్లుతున్న విద్యా వ్యవస్థ

**వసతులు వంట వారికి.. బిల్లులేమో ప్రభుత్వ పాఠశాలకి**

**ప్రశ్నిస్తే పెనాల్టీ కట్టాల్సిందే**

**కరెంట్ బిల్లే కాదు వసతులన్నీ మాక సొంతం..?**

**ప్రధానోపాధ్యాయుల్ని ప్రభావితం చేస్తున్న కుల సంఘాలు**

**అధికారుల పర్యవేక్షణా లోపంతో హెచ్ఎంలకు తప్పని అగచాట్లు**

**అజమాయిషీ అంతా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులదే**

**అదేమని అడిగితే తమకు అన్యాయం జరిగిందంటూ ఆందోళనా కార్యక్రమాలు**

**తమ కులపు వారికి అన్యా యం జరిగిందని కులసంఘాల మద్దతు**

**రాజకీయ క్రీనీడలో అగమ్య గోచరంగా విద్యార్థుల భవిష్యత్తు**



చీరాల(ప్రజాపాలన ప్రతినిధి) ఆగష్టు 27, :కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, సుందరంగా ఏర్పా టు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, పాఠశాలల్లో పని చేసే వారికి వరప్రదాయిని లుగా మారాయి. ప్రత్యేకించి ఔట్ సోర్సింగ్ కింద పని చేస్తున్న ఉద్యోగులకు, పాఠశాలలో వసతులన్నీ, తమ వంట ఇంట్లో వస్తువులు చందాన మారిపోయాయి. ఇదేమని పాఠశాల హెచ్ఎంలు ప్రశ్నిస్తే, తమకేదో అన్యాయం జరిగిపోయిందంటూ ఉద్యమించడం, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం ప్రారంభిస్తారు. చీరాల–పేరాల ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన చీరాల ప్రాంతంలో, ఎవరికి అన్యాయం జరిగినా, జరిగిందనే సమాచారం ఇచ్చినా, వాస్తవాలను తెలుసుకోకుండానే వారికి మద్దతుగా ప్రజాసంఘాలు అండగా నిలుస్తాయి. తమ కులం వారికి, లేదా తాత్కాలిక ఉద్యోగస్తులకు ఇబ్బంది అంటే చాలు నమ్మేసి, అండగా నిలబడి పోతారు. ఈ ఒకే ఒక్క అంశాన్ని ఆధారంగా చేసుకుని, కొంతమంది స్వార్థపరులు కుల సంఘాలను, ప్రజాసంఘాల వారిని, తమ స్వార్థానికి వాడు కుంటూ కాలం గడిపేస్తున్నారు. ఇవేమి పట్టని కుల సంఘాల, ప్రజా సంఘాల ప్రతినిధులు, పేద,బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేయడం కోసం అన్నట్లు తమ వ్యక్తిగత పనులను, విలువైన సమయాన్ని వ్యక్తిగత జీవితాలను సైతం త్యాగం చేస్తుండటం చీరాలలో షరా మామూలే.

**పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులదే హవా**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకించి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హవా నడిపిస్తున్నారు. ప్రత్యేకంగా కుకింగ్ ఏజెన్సీ వారు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చీరాల మున్సిపల్, మండల పరిధిల లోని, పలు ప్రభుత్వ పాఠశాలల్లో వంట వండేవారే రాజ్యమే లుతున్నారు.

**కరెంటు వాడకం మాది. బిల్లులు ప్రభుత్వ పాఠశాలలవి.**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యుత్ సౌకర్యాన్ని సైతం వ్యక్తిగతానికి వాడుకుంటూ, విద్యార్థులకు వడ్డించటం అయిపోయిన తర్వాత మిగిలిన సరుకులు సామాన్లు ఇంటికి పట్టుకుపోవడం పలు పాఠశాలల్లో జరుగుతుంది. ఇదేమని ప్రశ్నిస్తే, తమకేదో అన్యాయం జరిగిపోయినట్టు, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా మారింది.

**అధికారుల పర్యవేక్షణా లోపంతో, హెచ్ఎం లకు తప్పని అగచాట్లు**

అధికారుల పర్యవేక్షణా లోపంతో, ఆయా పాఠశాలల హెచ్ఎం లకు, నిర్వహణా బాధ్యత తలనొప్పిగా మారి అగచాట్లు తప్పడం లేదు. ఇదేమని గట్టిగా అడిగితే, రాజకీయాలు చోటు చేసుకోవటం ఇబ్బందికరంగా మారింది.

**హెచ్ఎం కు తప్పని పెనాల్టీ**

చీరాల పరిధిలోని ఓ పాఠశాల లో పాఠశాల కరెంట్ బిల్లు వాడుకుంటున్నావు, పాఠశాల సరుకులు, సామాన్లు తీసుకు వెళుతున్నావు, వండిన వంట కూడా తీసుకు వెళుతున్నావని ఓ వంట నిర్వాహకురాలి (కుక్)ని అడిగినందుకు, కుల సంఘాల పెద్దలతో పంచాయితీ పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు ఈ హెచ్ఎం.దే తప్పుగా పంచాయతీ పెద్దలు నిర్ధారించి, తిరిగి హెచ్ఎం. చేతే పెనాల్టీ కూడా కట్టించినట్టు విశ్వసనీయ సమాచారం.

**విసిగి వేసారి పోతున్న హెచ్ఎంలు**

రాజకీయ క్రీ నీడలో రచ్చకెక్కుతూ, అకారణంగా ఎందుకు ఇబ్బందులు పడటం లే అని, జరుగుతున్న పరిణామాలతో హెచ్ఎంలు విసిగి వేసారి పోవడంతో, విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది. స్థానికులు అయ్యుంటే చాలు, కుల సంఘాలు ప్రజా సంఘాలు మద్దతుగా నిలవడం, తప్పు ఉన్నా, లేకపోయినా కేవలం స్థానికులే కరెక్టు అని సంఘాల పెద్దలు నిర్ధారించటం, ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుపై వేటు గా మారుతుంది.

**అజమాయిషి అంతా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులదే**

ఓ ప్రక్క కుల సంఘాలు, ప్రజా సంఘాల మద్దతు, మరోపక్క రాజకీయ నాయకుల అండ దండలతో, అంతా ఔట్సోర్సింగ్ ఉద్యోగులే అజమాయిషి చేస్తూ, చలామణి అవుతున్నారు. ఎందుకు వచ్చిన తలనొప్పిలే అని, హెచ్ఎంలు చూసి చూడనట్లు వ్యవహరించాల్సి వస్తుంది. దీంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ హవా కొనసాగిస్తున్నారు.

**రాజకీయ క్రీనీడలో అగమ్య గోచరంగా విద్యార్థుల భవిష్యత్తు**

కుల సంఘాలు, ప్రజాసంఘాల మద్దతుతో, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పాఠశాలలో వ్యవహరించే తీరు, నిత్యం హెచ్ఎం, ఉపాధ్యాయులకు, వారికి మధ్య జరిగే వాగ్వాదాలు, తరగతులలో విద్యా బోధన సరిగా జరగక, విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది. సక్రమంగా విద్యా బోధన లేక, సమయానికి సరియైన మధ్యాహ్న భోజనం అందక, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఒక ప్రక్క పర్సంటేజీ తగ్గిపోవడంతో పాటు, మరో ప్రక్క విద్యార్థుల సంఖ్య కూడా ఆయా స్కూళ్లలో రోజురోజుకీ తగ్గిపోతుంది.

**సంఘాల పెద్దలు సానుకూలంగా ఆలోచిస్తేనే సమస్య పరిష్కారం**

తమ కులం వారికో, పేద,బడుగు, బలహీన వర్గాల వారికో, అన్యాయం జరిగిందని, అండగా నిలబడే కుల సంఘాలు, ప్రజాసంఘాల పెద్దలు, పెద్ద మనసుతో సానుకూలంగా వ్యవహరిస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. వాస్తవ పరిస్థితులను విచారించి, నిజా నిజాలు తెలుసుకున్న తర్వాతే, దానికి తగ్గట్టుగా వారు వ్యవహరిస్తే ఇటువంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండదు. తప్పును నిలదీయండి,కానీ వాస్తవం తెలుసుకుని నిలదీయండి, ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల, నిజాయితీగా పనిచేసే వారికి సైతం, మనసు విరిగిపోయి, సక్రమంగా విద్యాబోధన చేయటం మానేస్తారని. తద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారాల ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాటాలు చేస్తాం: సిపియం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



గుడివాడ : ప్రజలపై పెను భారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపియం జాతీయ కమీటి సభ్యులు గపుర్, రాష్ట్ర కార్యదర్శి వి..శ్రీనివాసరావులు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సిపియ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేది నుండి సెప్టెంబర్ నాలుగో తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెరిగి ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగ సమస్యలపై సెప్టెంబర్ మూడవ తేదీన నిరుద్యోగ వ్యతిరేక దినం రాష్ట్రవ్యాప్త సదస్సులు, నిరసనలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే డీఎస్సీలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యవ్యస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ ప్రవీణ్‌ప్రకాష్ ఇంగిత జ్ఞానం లేకుండా టీచర్లను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థలో ప్రవీణ్‌ప్రకాష్ వేధింపులు ఎక్కువయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువును గాలికి వదిలేసి యాప్‌ల పనే టీచర్లకు సరిపోతుందన్నారు. పాఠశాలల విలీనం పేరుతో విద్యా వ్యవస్థ సర్వనాశనం చేశారని, ప్రభుత్వ ద్వంద విధానాలతో 5400 స్కూళ్లు మూతపడ్డాయని అవెదన వ్యక్తం చేశారు. కార్మిక వవ్యస్థను కాపాడవలసిన ప్రభుత్తం కార్మికుల సంక్షే మ నిధి డబ్బును దోచుకోవడం దేశంలో ఎక్కడ లేదని విమర్శించారు. రాజాశేఖరెడ్డి విద్యుత్ భారాలపై తమతో కలసి పోరాటలు చేస్తే అయన కుమార్డు విద్యుత్ చార్జిలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తునరన్నారు. తోలుత విద్యుతు పోరాటంల మృతి చెందిన అమరవీరులకు నివాళ్ళు అర్పించారు. ఈ సమావేశంలో సిపియం పట్టణ కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహాబోధి కృష్ణమూర్తికి జాతీయ సేవా రత్న పురస్కారం



గుంటూరు: ఇటీవల గుంటూరు ఏ సీ కాలేజీ అసెంబ్లీ హాలు లో జరిగిన అఖిల భారత ఎన్జీ.ఓ. స్ సంక్షేమ సంఘం మరియు కే. బి. ఆర్.. ఫౌండేషన్ వారి 5 వ వార్షికోత్సవ వేడుకలు ఫౌండేషన్ నాయకులు బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి సంఘం జాతీయ సలహాదారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డా. రంగిశెట్టి రమేష్ అధ్యక్షులుగా, ముఖ్యఅతిథులుగా శాసన సభ్యులు మద్దాలి గిరిధర్ రావు, గౌరవ అతిథులుగా శ్రీమతి రోజీ, డిప్యూటీ శ్రీమతి షేక్ సజీల, ఆత్మీయ అతిథులు సమాజ సేవిక శ్రీమతి రోజీ వివిధ ఎన్జీవో సంఘాల ప్రతినిధులు హాజరైనారు. వారు మాట్లాడుతూ సమాజసేవకు ప్రతిఒక్కరు బ్యాగస్వామి కావాలని, తమకు తోచిన విధంగా ఆనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి సమాజంలో అందరితో కలసి జీవించే అవకాశం కల్పించి, మానవ జన్మ సార్థకం చేసుకోవాలని, ఇలాంటి ప్రయత్నం చేస్తున్న ఎన్జివో సంఘాల పాత్రను సేవలను, ఫౌండేషన్ నిర్వాహకులను, ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక సేవలనందిస్తున్న వారికి 'జాతీయ సేవా రత్న' పురస్కారాలు అందజేశారు. ఇందులో భాగంగా అనంతపురం నగరానికి చెందిన మహాబోధి వ్యవస్థాపకులు, జాషువా స్మారక కళా పరిషత్ జాతీయ కన్వినర్, కవి, రచయిత, దాసన్నగారి కృష్ణమూర్తిని శాలువా, పూలమాలతో సత్కరించి, "జాతీయ సేవారత్న" పురస్కారాన్ని, డా. రంగిశెట్టి రమేష్, ఎంజీవో ఫౌండర్ బాలరాజు, డా.సంబేలు శాంతిబాయి, నాయకురాలు కృష్ణరేఖ, సంఘం ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. అవార్డు గ్రీహీత మాట్లాడుతూ.. గత 37 సంవత్సరాలనుండి తాను చేస్తున్న ఉద్యోగ, సామాజిక, సాహిత్య సేవలను గుర్తించి, నాకీ పురస్కారం అందజేసిన ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలిపారు. డా. రంగిశెట్టి రమేష్ సభను ఆద్యంతం తనదైన తెలుగు భాషా శైలిలో రసవత్తరంగా నడిపారు. ఈ కార్యక్రమంలో మరో అవార్డు గ్రీహీతలు జాషువా కమిటీ అంతర్జాతీయ ఫౌండర్ చైర్మన్ డా. పెద్దిటి యోహాను, జాషువా కమిటీ శ్రీరామమూర్తి, ప్రేమ్ కుమార్, సూర్య, సమాజసేవిక రోజీ, అంతర్జాతీయ రెజ్లర్ పోటీలలో పథకాల విజేత ఇతర రంగాల ప్రముఖులు హాజరైనారు.

## జనసేన నాయకులు రామకృష్ణకు జాతీయ సేవ రత్న పురస్కారం



గుడివాడ : గుడివాడ ప్రజల కోసం అనేక సేవాలు అందించిన డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె)కు జాతీయ సేవా రత్న పురస్కారాని అందజేశారు. ఆదివారం రాత్రి గుంటూరులో అఖిలభారత కె.బి.ఆర్ పౌండేషన్, ఎన్జవోసు సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆర్.కెకు జాతీయ సేవా రత్న పురస్కారాన్ని అందజేశారు. ఆర్‌కెకు సేవ రత్న పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం పట్టణంలోని పలువురు అభినందిచారు. ఈ సందర్భంగా ఆర్.కె మాట్లాడుతూ సమాజమే దేవాలయంగా భావిస్తూ దేశానికి సమాజానికి పనిచేయడమే మా ఆర్కే వారియర్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ అవార్డులు రావడానికి కారణం మా స్ఫూర్తి ప్రదాత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అని అలాంటి నాయకులకి మేము కార్యకర్తలుగా పని చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకలు పాల్గొన్నారు.

## గోకవరంలో బ్రిడ్జి నిర్మాణం పై తెలుగు తమ్ముళ్లు ఎంపీ గీతకు ఎమ్మెల్యే చంటి బాబు కు వినతి పత్రం



గోకవరం, ఆగస్టు 28.ప్రజా పాలన: మండల కేంద్రమైన గోకవరం నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పై కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్.ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబుకు సోమవారం మండల తెలుగు తమ్ముళ్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం మైన గోకవరం ఠాణా సెంటర్ వద్ద ఊర కాలువ మీద ఉన్న బ్రిటిష్ కాలంనాటి పురాతన ఇరుకు వంతెన బ్రిడ్జి ఎస్ కారంలో మలుపు తిరిగి ఉండటంతో ట్రాఫిక్ సమస్య తో పాటు అనేక ప్రమాదాలు జరగడమే కాకుండా కొంతమంది మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయన్నారు. రాజమహేంద్రవరం నుండి తెలంగాణ, చత్తీస్ గడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలను కలిపే వారధిగా గోకవరం బ్రిడ్జి రోడ్డు మార్గం కీలకం కానుంది అన్నారు. నిత్యం వేలాది వాహనాలు ఈ బ్రిడ్జి మీద నుండే ప్రయాణిస్తాయని, అంతేకాకుండా ఈ మార్గం రాజమహేంద్రవరం నుండి విజయనగరం వరకు ఏజెన్సీ మండలాలను కలుపుతూ జాతీయ రహదారి(516) గా రూపాంతరం చెందుతుందన్నారు. నూతన బ్రిడ్జిని జాతీయ రహదారికి అనుగుణంగా, ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా భవిష్యత్ ను దృష్టిసారించి బ్రిడ్జి నిర్మాణాన్ని తిన్నగా మలుపు బ్రిడ్జి నిర్మాణం జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి, అందులో ఇల్లు నిర్మిస్తామని చెప్పినప్పటికీ గోకవరంలో ఇంతవరకు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు, ఇల్లు నిర్మాణాలు లేవు. ప్రభుత్వ అధికారులు భూమి కొనుగోలు చేసి ఇండ్ల స్థలాలు ఇస్తే అవి గోకవరం గ్రామ పరిధిలోనే ఇవ్వాలని చుట్టుప్రక్కల ఇతర గ్రామాలలో ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదన్నారు. గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో చేపట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణమును ప్రజారోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు . గోకవరం సంత మార్కెట్లో నిలిచిపోయిన మార్కెట్ షెడ్లు పనులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరంలో ప్రతి సోమవారం జరిగే సంతకు ఏజెన్సీ ప్రాంతలైన రంపచోడవరం, గంగవరం, దేవీపట్నం తో పాటు పోలవరం నిర్వాసిత మండలాల ప్రజలు వేలాదిగా వస్తారన్నారు. వర్షాకాలం వస్తే సంత మార్కెట్ మొత్తం బురదమయంగా మరుతుందన్నారు. పైగా ఇక్కడ సులబ్ కాంప్లెక్స్ లు లేకపోవడంతో సంతకు వచ్చే ప్రతి ఒక్కరూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. షెడ్లు లేక వర్షంలోనే వ్యాపారస్తులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గోకవరం మండలం సూదికొండ, జగన్నాధపురం, తంటికొండ, రంపయర్రంపాలెం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లు పాడైపోవుట వలన వర్షానికి నీటి కుంటలు, గోతులు ఉండటం వలన వాహనాలు పాడైపోయి, యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ప్రయాణికులు సకాలంలో తమ తమ గమ్యాన్ని చేరలేక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై ఎంపీ వంగా గీత విశ్వనాథ్ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తక్షణమే స్పందించి ప్రజా సమస్యను పరిష్కరించాలని. టీడీపీ నాయకులు పాలూరు బోసు బాబు. గునిపే భారత్.పోసిన ప్రసాద్.

## తెప్పోత్సవం నిర్వహించడానికి టిటిడి అధికారులకు నిర్లక్ష్యం ఎందుకో ?





కార్వేటినగరం మండలం (ప్రజాపాలన) ఆగస్టు 28:కార్వేటినగరం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తేప్పోత్సవ భాగంగా సోమవారం నుంచి మూడు రోజులు తెప్పోత్సవాలు జరగాల్సింది ఉండగా గుడిలోనే పూజా కార్యక్రమాలు ఎందుకు చేయాల్సి వచ్చిందో ఆలయ అధికారి సమాధానం చెప్పాలివేణుగోపాలస్వామి వారికి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ తెప్పోత్సవం లేక భక్తులకు మళ్లీ నిరాశకు ఆలయ అధికారి కారణమా..స్థానిక కోనేటిలో నీళ్లు లేదంటూ నిర్లక్ష్యంగా టిటిడి అధికారులు. కనీసం ట్రైల్ రన్ కూడా నిర్వహించకనే తెప్పోత్సవం రద్దు నిర్ణయం ఎలా తీసుకుంటారు. స్థానిక కోనేటిలో మనిషి లోతు నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ కనీసం తెప్పోత్సవం నిర్వహించాలని ఆలోచన కూడా లేకపోవడంతో మండల ప్రజలు, భక్తులు తీవ్ర స్థాయిలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులపై మండిపడుతున్నారు. టిటిడి చైర్మన్ భూమి కరుణాకర్ రెడ్డి ఈ విషయమే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు. కోనేరు వద్ద ఉండాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంతో కోనేటి నీటి లో తేలియాడుతున్న చెత్తాచెదారాలు దేవదేవ వెంకటేశా నీ నిధులతో జీతాలు తింటూ నీ సేవలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్య తీసుకోలేవా గోవిందా గోవిందా గోవిందా...

## శీతల పానీయాలపై అదనపు భారం




నత్తెనవల్లి: ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక పట్టణంలోని రద్దీగా ఉండే ప్రాంతాలలో నిర్ణయించిన ధరలకంటే అధిక ధరల వసూలు చేస్తున్న దుకాణ దారులు ఒక లీటర్ మంచినీటి ధర కంపెనీ వారు 20 రూపాయలు నిర్ణయించగా దుకాణాలలో 25 రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. శీతల పానీయాలు 20 రూపాయల నుంచి 50 రూపాయలు లోపు గల వాటిపై ఐదు రూపాయలు అదనపు రుసుము,50 రూపాయల నుంచి 100 రూపాయలు లోపు ధర కలిగిన శీతల పానీయాలపై పది రూపాయల అదనపు రుసుము వసూలు చేస్తున్నట్లు సమాచారం.అసలే అధిక ధరలతో ప్రజలు బెంబేలెత్తుతున్న తరుణంలో (ఉదాహరణకు) పాలు, పెరుగు, లస్సి, మజ్జిగ,కూరగాయలు, నూనె నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోపక్క నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు వసూలు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక ధరలు వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు....

## తెలుగు భాష మాధుర్యాన్ని యువత అందిపుచ్చుకోవాలి: డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు



మచిలీపట్నం ఆగస్టు 28 ప్రజా పాలన:తెలుగు భాష మాధుర్యాన్ని యువత అందిపుచ్చుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు భాష మధురమైన భాష అని, వ్రాయుటకు అందమైన భాష అని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కొరకు ఎన్ని భాషలనైనా నేర్చుకొనవచ్చు. కానీ మాతృభాషను విస్మరించరాదన్నారు. ఈ సందర్భంగా సిరికవి డా. చింతలపాటి మురళీకృష్ణ తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. వ్యవహారిక తెలుగు భాష కోసం అలుపెరుగని పోరాటం చేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. వక్తృత్వ పోటీ విజేతలకు డిఆర్ఓ వెంకటేశ్వర్లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, ప్రిన్సిపాల్ డా. టి అన్నపూర్ణ, తెలుగు అధ్యాపకురాలు టి సుజాత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## దళిత సోదరుడు వట్టెపు మరియదాసును పరామర్శించిన అట్లూరి విజయ్ కుమార్ ఇంచార్జ్ వినుకుండా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 28 (ప్రజా పాలన ప్రతినిధి.): దళిత సోదరుడు వట్టెపు మరిదాసు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ %ఉ% మొనరిటింగ్ కమిటీ మెంబర్ దాచేపల్లి నివాసి ఈ రోజు ఉదయం 9 గంటలకు పిడుగురాళ్ల బ్యాంక్ సెంటర్లో ఏఎస్ఐ హనుమంతరావు రెంటచింతల పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న సమయంలో మా సోదరుడు గుడిపల్లి రామకృష్ణ అనే అతనికి అన్యాయం జరిగితే దళిత సమస్యలపై మరియదాసు ప్రశ్నించినందుకు నువ్వు నన్ను అడిగే అంత స్థాయి ఉందా అని తాగే తాగే టీ తన ముఖంపై పోసి ఉమ్మి వేసి మాదిగ లంజా కొడకా అంటూ దుర్భాషలాడుతూ పిడుగులు గుద్దుతూ ఎగిరి ఎగిరి తన్నుతూ ఇష్టం వచ్చినట్లు తన్ని హింసించిన ఘటన ఈరోజు పిడుగురాళ్ల చోటుచేసుకుంది తదనంతరం వారిని అక్కడే కొంతమంది దళిత సోదరులు మరియదాసును నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి చేర్చగా వెనువెంటనే జరిగిన సంఘటన తెలుసుకొని గౌరవ పల్నాడు జిల్లా కలెక్టర్ , అలాగనే నరసరావుపేట ఎమ్మెల్యే గౌరవ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరికొందరు దళిత సోదరులు సుబ్బారావు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనరేటింగ్ కమిటీ మెంబర్, విజయ్ దళిత నేత మరికొందరు నాయకులు దాసు ను పరామర్శించి వారికి అండగా ఉంటానని గౌరవ కలెక్టర్ గారు హామీ ఇవ్వడం వెనువెంటనే గౌరవ కలెక్టర్ గౌరవ పలనాడు జిల్లా ఎస్పీ కి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే ఎవరైతే దాడి చేశారో వారిని సస్పెండ్ చేసి విధుల్నించి తప్పించాలని అధికారులను ఆదేశించడం జరిగింది అని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు అంతేకాక ఈ కేసులో త్వరతగతిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అట్లూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు అలా జరగని ప్రత్యాన రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికే గౌరవ పలనాడు జిల్లా కలెక్టర్ వెనివెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పిలుపు టీటాన్ని దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నాము.

## కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పురస్కారాల తరహాలోనే వైఎస్సార్ అవార్డుల ప్రధానం



స్పెషల్ కరస్పాండెంట్ ప్రజా పాలన: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్, వైఎస్సార్ అచీవ్ మెంట్ 2023 అత్యున్నత పురస్కారాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆగష్టు 31 న ముగియనుందని హైపవర్ కమిటీ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సేవలో ప్రతిభ కనబరిచిన వ్యక్తులు, సంస్థలు చేసిన సేవలకు గుర్తింపుగా వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్, వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డులతో రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాల తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ అవార్డులను అందజేస్తోందన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యక్తులు, సంస్థలు తమ విజయాలు, సేవలు గురించి ఒక పేజీకి మించకుండా సమాచారాన్ని అందించాలని, వారి ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడీ వంటి వివరాలు పొందుపరచాలని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్స్ పై ఎలాంటి పరిమితి లేనందున పైన పేర్కొన్న రంగాల్లో ఎన్ని ఎంట్రీలైనా నమోదు చేసుకోవచ్చని, నామినేషన్లు స్వీకరించడానికి చివరి తేదీ 31 ఆగష్టు, 2023 అని ఆయన పేర్కొన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారి దరఖాస్తులను పంపించేలా శాఖాధిపతులు మరియు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.కళలు, సామాజిక సేవ, పబ్లిక్ అఫైర్స్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, సివిల్ సర్వీస్, స్పోర్ట్స్ మరియు తదితర రంగాల్లో (పైన పేర్కొన్న రంగాలు కాకుండా ఇతర రంగాలు) జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వ్యక్తులు ఈ అవార్డుకు అర్హులు.పైన పేర్కొన్న రంగాల్లో గ్రామాల్లో మరియు మురికివాడల్లో పనిచేస్తూ సరైన గుర్తింపు పొందని రాష్ట్రానికి చెందిన వ్యక్తులు, పొలిటికల్ ఎన్జీవోలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు, చరిత్రలో పేరుగాంచిన సంస్థలు మరియు సంఘాలు నామినేషన్లకు అర్హులని ఆయన తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే వ్యక్తులు, సంస్థలు నామినేషన్లు పంపాల్సిన ఈ-మెయిల్ ఐడీ secypolitical@ap.gov.in

## విజయవంతంగా కొనసాగుచున్న తెలుగు భాషా చైతన్య వారోత్సవాలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు




స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన: తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160 వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 23 నుండి నిర్వహిస్తున్న తెలుగు భాషా చైతన్య వారోత్సవాలు విజయవంతంగా కొనసాగుచున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు మరియు తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి.విజయబాబు తెలిపారు. సోమవారం అమరావతి సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం నిర్ధిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్న ఈ వారోత్సవాలు నిరంతరాయంగా కొనసాగుచున్నాయని తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా గుంటూరు, విజయవాడ కేంద్రాల్లో ఎంతో ఘనంగా ఈ తెలుగు భాషా చైతన్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ నెల 23 వ తేదీన గుంటూరు లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన ఈ తెలుగు భాషా చైతన్య వారోత్సవాలు 29 వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమంతో ముగుస్తాయని ఆయన చెప్పారు. ఈ నెల 24 వ తేదీన విజయవాడ ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలలోను, 25 వ తేదీన విజయవాడలోని ఆంధ్ర లాయోల డిగ్రీ కళాశాలలోను, 26 వ తేదీ ఉదయం విజయవాడలోని బెజవాడ బార్ అసోసిషియేషన్ లోను, సాయంత్రం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలోను, 27 వ తేదీన విజయవాడలోని ఘంటసాల సంగీత విశ్వవిద్యాలయంలోను ఎంతో ఘనంగా ఈ తెలుగు భాషా చైతన్య వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా నేటి సాయంత్రం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో తెలుగు భాష, సాహిత్యంలో మంచి ప్రతిభ కనబర్చిన రాష్ట్ర సచివాలయం ఉద్యోగుల సన్మాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా.రజత్ భార్గవ తదితరులతో పాటు సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఆయన అన్నారు.రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం సభ్యులు మస్తానమ్మ, వెంకటయ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్మారక 100 రూపాయల నాణెం విడుదలపై హర్షం వ్యక్తం చేసిన సామకోటి ఆదినారాయణ



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు 100 నాణెం విడుదల పై హర్షం వ్యక్తం చేసిన లిశ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఈ మేరకు సోమవారం నాడు స్థానికంగా పత్రికా ముఖంగా మాట్లాడుతూ దేశ సినిమా,రాజకీయ చరిత్రపై చెరగని ముద్ర వేసిన లిదివంగత నందమూరి తారకరామారావులి స్మారకార్థం వందరూపాయల నాణెంని లిగౌరవ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము లి ఆవిష్కరించడం నాకు సంతోషకరాన్ని నింపిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇది ఓ అద్భుత సందర్భం అన్న ఎన్టీఆర్ కు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని ఎన్టీఆర్ అంటే రాష్ట్రంలో కాని దేశంలో కానీ తెలియని వారు లేరని మహిళలకు ఆస్తి లో హక్కు ఉండాలని చెప్పిన ఏకైక మహనీయుడని పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వతంత్ర భారతాన్ని ఆవిష్కరింపచేసిన బడుగుబలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యాన్ని కల్పించిన తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన తెలుగువారి పౌరుషానికి ఎన్టీ రామారావు గారు ఒక తరం హీరో కాదు అన్ని తరాలకు ఆదర్శ హీరో సినీ రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తన దైన ముద్ర వేసుకున్నారని అదేవిదంగా లిఎన్టీఆర్ కి భారతరత్న కూడా ఇవ్వాలనిలి కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎన్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



నరసాపురం, ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై.ఎన్ కళాశాల, హెచ్ ఆర్ డి సెంటర్ ఆధ్వర్యంలో హెటిరో డ్రగ్స్ సంస్థ వారిచే సోమవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెటెరో డ్రగ్స్ హెచ్ ఆర్ మేనేజర్ విజయ్ పాల్గొని వ్రాత పరీక్షలు, విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారు. ఈ ఎంపికలకు వైఎన్ కళాశాల విద్యార్థులతో పాటు మొత్తంగా 52 మంది విద్యార్థులు పాల్గొనగా బీఎస్సీ కెమిస్ట్రీ గ్రూపుకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపిక కాగా 18 మంది ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు ఫైనల్ రౌండ్ కు అర్హత సాధించారని హెచ్ ఎస్ సి గ్రూప్ కు చెందిన విద్యార్థులకు కంపెనీ వారిచే మరొక రౌండు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని హెచ్ఆర్ మేనేజర్ విజయ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాదులో తమ సంస్థకు చెందిన నక్కపల్లి ప్లాంటులో విధులు నిర్వహించవలసి ఉంటుందని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏపీవి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కనకారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, డి సుబ్రహ్మణ్యం, యు రాము, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ రెస్పాండెంట్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ రావు, యాజమాన్యం, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## తుమ్మలగుంట..శ్రీకల్యాణ వెంకన్న ఆలయంలో పవిత్రాలు సమర్పణ

### తిరుమల తరహాలో వైఖానస ఆగమోక్తంగా పవిత్రోత్సవాలు



తిరుపతి, తుమ్మలగుంట (తిరుపతి రూరల్), ఆగస్టు 28, (ప్రజాపాలన న్యూస్) తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో రెండో రోజైన సోమవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల, అర్చన వంటి దైనందిన పూజా కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం యాగశాలలో జరిపిన వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనంను నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు, గరుడాళ్వార్, పరివార దేవతలకు, ధ్వజస్తంభానికి, శ్రీ ఆంజనేయ స్వామివారికి శాస్త్రోక్తంగా పవిత్రాలు సమర్పించారు. ఆ తరువాత సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు వీధి ఉత్సవం నిర్వహించనున్నారు.

తిరుమల తరహాలో పూజలు

తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే నిత్య, వార, పక్ష, వార్షికోత్సవాల తరహాలోనే తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజాదికాలను నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే పవిత్రోత్సవాలను వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆర్జిత సేవలు, పవిత్రోత్సవాలు, పుష్పయాగం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**మంగళవారం 29, ఆగష్టు 2023**

## పెరిగిపోతున్న విద్యుత్ భారాలు

ఏటేటా విద్యుత్ చార్జీల పెంపుదల, ఆ పెంపుదల భారాలకు మించి ట్రూఅప్ భారాల పెరుగుదల, ఇతర రూపాలలో అదనపు భారాల విధింపు సంస్కరణల కింద ప్రామాణిక ప్రక్రియగా కొనసాగుతున్నాయి. సంస్కరణల పేరుతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలు దీనిని తీవ్రతరం చేస్తున్నాయి. కేంద్రం ఆదేశాలకు తలొగ్గుతూ, ఆ విధానాలను అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. చట్టరీత్యా కేంద్ర, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్లకు ఉన్నపాటి అధికారాలు, బాధ్యతలను కూడా వమ్ము చేస్తూ, మోడీ ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలు ఈ విధానాల అమలుకు మార్గాన్ని సుగమం చేసే ఉపకరణాలుగా కమిషన్లను మారుస్తున్నాయి. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో విద్యుత్ భారాలకు, ప్రజావ్యతిరేక, ప్రైవేటీకరణ సంస్కరణలకు, విధానాలకు వ్యతిరేకంగా వంద రోజుల పాటు జరిగిన చరిత్రాత్మక ప్రజాపోరాటం పూర్వరంగంలో నెలకొన్న పరిస్థితికన్నా మరింత తీవ్రమైన పరిస్థితులు నేడు విద్యుత్ రంగంలో నెలకొంటున్నాయి. 2000 సంవత్సరంలో 100 రోజుల పాటు జరిగిన విద్యుత్ పోరాటంలో 25 వేల మందికి పైగా జైళ్ళ పాలయ్యారు. ఆ ఏడాది ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసు కాల్పులలో ముగ్గురు యువకులు చనిపోగా, అనేక మంది గాయపడ్డారు. ఎంత మొండి బండ ప్రభుత్వాలైనా సంఘటిత ప్రజా బలం ముందు తలొగ్గక తప్పదని...ఆ విద్యుత్ పోరాటం, ఢిల్లీలో దాదాపు ఏడాది పాటు జరిగిన రైతాంగ పోరాటం రుజువు చేశాయి. త్రైమాసిక ప్రాతిపదికన ఇంధన, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) కింద 2021–22 సంవత్సరానికి రూ.3082.99 కోట్ల మొత్తాన్ని వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు అనుమతిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) గత మార్చి మొదటి తేదీన ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం డిస్కామ్‌లు వినియోగదారుల నుండి ఆ మొత్తాన్ని గత ఏప్రిల్ నుండి వసూలు చేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగిశాక, డిస్కామ్‌లు ఎఫ్‌పిపిసిఎ కింద క్లెయిమ్‌లను తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ మాసాంతానికి కమిషన్‌కు సమర్పించాలి. వాటిపై కమిషన్ విచారణ జరిపి నిర్ణయిస్తుంది. 2022–23 సంవత్సరానికి డిస్కామ్‌లు రూ.7200 కోట్ల మేరకు ఎఫ్‌పిపిసిఎ కింద ట్రూఅప్ కోరుతూ కమిషన్‌కు పిటిషన్లు సమర్పించాయి. కమిషన్ నిబంధనల ప్రకారమే వాటిపై బహిరంగ విచారణ జరిపి సెప్టెంబరు మాసాంతానికి గాని, అంతకు ముందుగా గాని కమిషన్ ఉత్తర్వు జారీ చేయాల్సి ఉంది. ఈ క్లెయిమ్‌లలో కమిషన్ అనుమతించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించకపోతే, ఆ మొత్తం భారం వినియోగదారులపై పడుతుంది. ఎఫ్‌పిపిసిఎ కింద ఏటా తన అనుమతి లేకుండా నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు విద్యుత్ పంపిణీ కంపెనీలకు ఎపిఇఆర్‌సి అనుమతిస్తూ గత మార్చి 29న జారీ చేసిన ఎఫ్‌పిపిసిఎ రెగ్యులేషన్ 2023–24 నుండి అమలులోకి వచ్చింది. ఆ విధంగా ఏటా వేలాది కోట్ల రూపాయల మొత్తాన్ని కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా డిస్కామ్‌లు వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు మార్గం సుగమం అయింది. 2023–24 సంవత్సరానికి డిస్కామ్‌లు 67890 మి.యూ. మేరకు విద్యుత్ విక్రయాలు చేసేందుకు కమిషన్ చార్జీల ఉత్తర్వులో ఆమోదం తెలిపింది. అంటే, నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున డిస్కామ్‌లు కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2715.60 కోట్ల మేరకు వినియోగదారుల నుండి ఎఫ్‌పిపిసిఎ కింద వసూలు చేసుకోవచ్చు. కమిషన్ బహిరంగ విచారణ జరిపి, నిర్ణయించిన చార్జీలను డిస్కామ్‌లు వసూలు చేసుకొంటుండగా, ఎఫ్‌పిపిసిఎ కింద డిస్కామ్‌లు చార్జీల పెంపుదల భారం కన్నా కొన్ని రెట్లు అధిక మొత్తాలను వినియోగదారుల నుండి ఏడాది పాటు వసూలు చేసుకున్న తరువాత కమిషన్ విచారణ జరిపి ఉత్తర్వు ఇవ్వటం నియంత్రణ ప్రక్రియను తలకిందులు చేయటమే. ఈ అడ్డదిడ్డం ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలకు అనుగుణంగా జరిగినదే. ఈ ఉత్తర్వు కింద డిస్కామ్‌లు నెలనెలా వసూలు చేస్తున్న ఎఫ్‌పిపిసిఎ మొత్తానికి సంబంధించిన వివరాలపై కమిషన్‌కు నెలవారి నివేదికలను సమర్పించాలి. వాటి వెబ్‌సైట్లలో ఆ వివరాలను చూపాలి. అయిదవ నియంత్రణ కాలానికి (2024–25 నుండి 2028–29 వరకు) విద్యుత్ అవసరం అంచనాలు, విద్యుత్ కొనుగోలు, వనరులు, పెట్టుబడుల ప్రణాళికలు, రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై, ఆరవ నియంత్రణ కాలానికి (2029–30 నుండి 2033–34 వరకు) సూచనప్రాయంగా ఈ ప్రణాళికలను ఎ.పి ట్రాన్స్‌కో, డిస్కామ్‌లు కమిషన్‌కు సమర్పించాయి. సాధ్యమైనంత తక్కువ వ్యయంతో వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ని నిలకడగా సరఫరా చేయటం, హెచ్చుతగ్గులతో రోజువారీ, సీజన్ వారీగా మారుతుండే డిమాండుకు అనుగుణంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమ సాంకేతికంగా సాధ్యమైనంత సమతూకంలో ఉండేటట్లు, మిగులు విద్యుత్ సాంకేతికంగా నివారించలేని మేరకు పరిమితమయ్యేటట్లు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) చేసుకొనటం, విద్యుత్ ప్రమాదాల నివారణకు, భద్రతతో సహా ప్రసార, పంపిణీ వ్యవస్థల నిమిత్తం వివేకవంతమైన వ్యయంతో సంబంధిత పనులను సకాలంలో పూర్తిచేయటం ఈ ప్రణాళికల లక్ష్యం. ఉత్పత్తి నుంచి, వినియోగదారులకు సరఫరా చేసేవరకు అయ్యే మొత్తం వ్యయంలో దాదాపు 80 శాతం దాకా విద్యుత్ కొనుగోలు నిమిత్తమే అవుతున్నది. అందువల్ల, విద్యుత్ అవసరం అంచనాలు, పిపిఎలను చేసుకోవటం ఆ లక్ష్యాలకు అనుగుణంగా లేకపోవటం విద్యుత్ భారాల పెరుగుదలకు, ట్రూ అప్ భారాలకు కొన్ని ప్రధాన కారణాలు అవుతున్నాయి. విద్యుత్ స్థాపక సామర్థ్యం 2024–25లో 19660.92 మెగావాట్ల నుండి 2028–29లో 30529.78 మెగావాట్లకు పెరుగుతుందని డిస్కామ్‌లు తాజా అంచనాలలో చూపాయి. అయినా కూడా వచ్చే అయిదేళ్ళలో విద్యుత్ కొరత, సాయంత్రం పీక్ సమయాలలో (సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు) ఉంటుందని అంచనాలు చూపాయి. పగటిపూట (ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు) అయిదవ నియంత్రణా కాలం మొదటి, చివరి సంవత్సరాలలో వరుసగా 324 మె.వా., 428 మె.వా. కొరత ఉంటుందని, మిగిలిన మూడు సంవత్సరాలలో 449 మె.వా. నుండి 1479 మె.వా. వరకు మిగులు ఉంటుందని అంచనాలు చూపాయి. అయిదవ నియంత్రణా కాలంలో అమలవుతాయని తాము పరిగణనలోకి తీసుకున్న ప్రాజెక్టులు మినహా, "వివిధ సంస్థలు" కొత్తగా ప్రాజెక్టులు నెలకొల్పే అవకాశం కన్పించటం లేదని డిస్కామ్‌లు పేర్కొన్నాయి. అదే సమయంలో, తక్కువ ఖర్చుతో "కొత్త ప్లాంట్ల" నుండి తాము విద్యుత్ కొనుగోలు చేయగలటంపై కొంత స్పష్టత" రాగానే అందుకు అనుమతి కోసం కమిషన్ దృష్టికి తెస్తామని డిస్కామ్‌లు పేర్కొన్నాయి. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు పునరుత్పత్తి అయ్యే (ఆర్.ఇ) మిశ్రమ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టుల వంటి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు, అధ్యయనం చేస్తున్నట్లు డిస్కామ్‌లు వివరించాయి. రాష్ట్రంలో ఆశ్రిత పెట్టుబడిదారులకు ఇలాంటి ప్రాజెక్టులను నెలకొల్పేందుకు వీలు కల్పించి, అనుమతులను ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చింది.

# పాలక పార్టీల రాజకీయ క్రీడలకు లెఫ్ట్‌పై అభాండాలా?

తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వచ్చే ఎన్నికల కోసం తమ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించిన రోజు నుంచి కమ్యూనిస్టు పార్టీలపై అవహేళనలూ అవహాస్యాలూ, ఆరోపణలూ మీడియాలో జోరుగా సాగుతున్నాయి. బిఆర్ఎస్‌లో టికెట్ రానివారి నిరసనలు, ధిక్కారాలు, తిరుగుబాట్ల వార్తల కంటే వామపక్షాల భంగపాటు పేరిట కథనాలు, భవిష్యత్ ఎన్నికల అడుగులపై ఉచిత సలహాలు, ఊహాగానాలు ఎక్కువయ్యాయి. షరామామూలుగా కమ్యూనిస్టులెప్పుడూ ఇంతే అనో, అసలీ ఎన్నికల రాజకీయాలే తప్పనో ఈసడింపులు సరేసరి. తప్పెవరిది దెప్పెవరికి అన్నట్టు ఇక్కడ కమ్యూనిస్టులపై విసుర్లు, వికృత వ్యాఖ్యానాలు దేనికో బోధపడదు. ముంజేతి కంకణానికి అద్దం అన్నట్టు అన్నీ కళ్ల ముందు జరిగాయి. అధినేతల విన్యాసాలు అందరూ చూశారు. ఇలా జరగవచ్చనే సందేహాలు ముందే పుష్కలంగా వినిపించాయి. అయినా తీరా జరిగాక ఇందులో ప్రధాన పాత్రధారులనూ సూత్రధారులనూ వారి వారి ఉద్దేశాలనూ అవకాశవాద వ్యూహాలను వదలిపెట్టి, ఒకే విధానంతో ఒకే మాట మాట్లాడుతున్న కమ్యూనిస్టులపై దాడికి దిగడం వింతల్లో వింత. సందర్భం ఏదైనా సారాంశం ఏమైనా తేలిగ్గా దాడికి దొరికేది కమ్యూనిస్టులేనని కొంతమంది ఉద్దేశం. కొన్ని మీడియాల అంచనా. కమ్యూనిస్టుల స్వంత పాత్రనూ ఉద్యమాలనూ తక్కువ చేసి చూపడం, ఎన్నికలలో వారితోనో వీరితోనో కలిపి మాత్రమే చూపడం, అందుకు మళ్లీ వారినే నిందించడం గేలి చేయడం ఈ తరహా విమర్శకులకు వెన్నతో పెట్టిన విద్య. తెలంగాణలో ఇప్పుడు నడుస్తున్నది అలాంటి ప్రహసనమే. ఇందులోనే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనూ కలగలిపి ఓ రాయి విసిరి కక్ష తీర్చుకునేవారు మరికొందరు. ఈ పరిణామాలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వాలూ విడివిడిగానూ ఉమ్మడిగానూ చర్చించి చెప్పవలసింది చెప్పాయి. భవిష్యత్‌లో ఏం చేయాలనేదానిపై ఆయా కమిటీలు సమీక్షిస్తున్నాయి. ఆ నిర్ణయాలు ఎలాగూ వస్తాయి, పాలక పార్టీలలో వలెగాక వామపక్ష పార్టీలలో సమిష్టిగా తీసుకున్న విధాన నిర్ణయమే శిరోధార్యమవుతుంది. కాకపోతే సందట్లో సడేమియా తరహాలో ఈ చాటున వాస్తవాలను వక్రమార్గం పట్టించే వారికి వాస్తవాలతోనే జవాబు చెప్పవలసి వస్తున్నది.

**బిజెపిపై పోరాటం, మునుగోడు విజయం**

వాస్తవానికి ఈ కథ ఎక్కడ మొదలైంది? కెసిఆర్ హఠాత్తుగా ఒక రోజున బిజెపి మతోన్మాదం, కేంద్ర పెత్తనం, ప్రధాని మోడీ నిరంకుశ పోకడలపై తీవ్ర భాషలో ధ్వజమెత్తారు. వామపక్షాల జాతీయ నాయకులతో చర్చలు జరిపారు. బిఆర్ఎస్‌గా జాతీయ రూపం తీసుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నాటికి బిఆర్ఎస్ దాదాపు ఎన్నికల సంఘం గుర్తింపు పొందింది. అయినా మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్‌గానే పోటీ చేశారు. ఆ ఎన్నికలో వామపక్షాల మద్దతు కోరడం, వారు కీలకంగా సహకరించడం జరిగాయి. నిజానికి అది సిపిఐ గతంలో ప్రాతినిధ్యం వహించిన స్థానమైనా వామపక్షాలు మనస్ఫూర్తిగా సహకరించాయి. అప్పుడే బిజెపి కేంద్రం ఆపరేషన్ ఫాంహౌస్‌కు పాల్పడింది. మరోవైపున ఢిల్లీ లిక్కర్ స్కామ్ పేరిట కెసిఆర్ ప్రభుత్వంపైన, కుటుంబంపైన దారుణమైన దాడి సాగించింది. మునుగోడు విజయం వామపక్షాల మద్దతువల్లనేనని అందరూ



అంగీకరించారు, ఈ సందర్భంగా రాష్ట్రంలోనూ దేశంలోనూ కూడా బిజెపి నిరంకుశత్వానికి, కక్ష సాధింపులకూ వ్యతిరేకంగా మిగిలిన ప్రతిపక్షాలతో కలిసి బిఆర్ఎస్ గొంతు కలిపింది. ఈడీ దాడులను నిలవరించాలని సుప్రీం కోర్టులో మిగిలిన వారితో పాటు కేసు వేసింది. ప్రతి సందర్భంలోనూ బిజెపికి వ్యతిరేకంగా కలసి పనిచేస్తామని సంకేతాలిస్తూ వచ్చారు. వామపక్షాలు సహజంగానే అందుకు సానుకూలంగానే స్పందించాయి. వీలైనన్ని లౌకిక పార్టీలను బిజెపి మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా సమీకరించాలని కోరుకునే వామపక్షాల వైఖరి కారణంగానే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వంటి వారు హైదరాబాద్ వచ్చినప్పుడు కెసిఆర్‌ను కలిసి మాట్లాడారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రధాన కార్యదర్శులు కూడా కలిశారు. ఈ అన్ని సమయాల్లోనూ కూడా మీడియా ఎన్నికల పొత్తుల గురించి అడగడం, బిజెపికి వ్యతిరేకంగా లౌకిక పార్టీలు ఒక తాటి మీదకు రావడం అవసరమని వారు చెప్పడం జరుగుతూ వచ్చింది. తెలంగాణ ఖచ్చితంగా ఏం జరుగుతుందనేది వారెప్పుడూ చెప్పింది లేదు.

**నిజంగా జరిగిందేమిటి? ఎవరి విధానం మారింది?**

గవర్నర్ తమిళసైతో ప్రభుత్వం పట్ల ప్రతికూల వైఖరి తీసుకోవడం, బిల్లులను నిర్ణయాలను నిలిపివేయడం, ప్రధాని మోడీ హెూం మంత్రి అమిత్ షా వంటి వారు అప్పటి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజరు వంటి వారు కెసిఆర్‌పై తీవ్రంగా దాడి చేయడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. పార్లమెంటు ఓటింగులోనూ బిఆర్ఎస్ ప్రతిపక్షాలతో బిజెపి వ్యతిరేక వైఖరినే తీసుకుంది. ఇన్ని కారణాల వల్ల నిర్దిష్టంగా ప్రతిపాదనలు, స్పష్టమైన చర్చలు జరగకపోయినా బిఆర్ఎస్, వామపక్షాల సర్దుబాట్లు వుంటాయనే భావన బలపడింది. సరైన సమయంలో కెసిఆర్ నిర్ణయం తీసుకుంటారని కెటిఆర్ వంటి వారు చెబుతూ వచ్చారు. మరోవైపున కమ్యూనిస్టులకు ఒక అసెంబ్లీ, ఒక కౌన్సిల్ స్థానమివ్వాలని కెసిఆర్ భావిస్తున్నట్టు మీడియా కథనాలు ఇచ్చింది. మధ్యలో బిఆర్ఎస్ కీలక నేతలు కొందరు కెసిఆర్ దూతలుగా లేక పార్టీ తరపు నాయకులుగా పేర్లతో సహా ఇదే ప్రతిపాదన తెచ్చినపుడు కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనంగీకారం తెలిపాయి. కెసిఆర్‌తో ముఖాముఖి మాట్లాడాలని ప్రతిపాదించాయి. వారికి చెప్పడమే గాక ఆయనను కలుసుకోవాలనే సూచన బహిరంగంగానే చేశాయి. కెసిఆర్ మాటల్లో బిజెపిపై విమర్శల తీవ్రత తగ్గి కాంగ్రెస్‌పై దాడి పెరుగుతున్నదనే అంశం ఈలోగా చర్చనీయమైంది. కవితపై కేసు ద్వారా మోడీ ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్నట్టు వార్తలు వస్తున్నా వామపక్షాలు తమ విధానం యథాతథంగా కొనసాగించాయి. ప్రాంతీయ పాలక పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం బిజెపితో చేతులు కలపడం వల్లనే అది బలపడిందనీ బిజెపి వ్యతిరేక రాజకీయ కూటమి నిర్దిష్ట రూపం కూడా ఆ క్రమంలో ఎన్నికల తర్వాత గాని స్పష్టం కాదని సిపిఎం చాలాసార్లు చెప్పింది. నిజానికి సీతారాం ఏచూరి దేశంలో ఎన్నికల ఫలితాల తర్వాత (పోస్ట్ పోల్) మాత్రమే కూటములు సాధ్యమని చాలాసార్లు చెప్పారు. బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపిల స్థానే ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడం గురించి మాట్లాడినపుడు కూడా అందులో సవాళ్లను వామపక్షాలు ఎన్నడూ విస్మరించింది లేదు. బిజెపి వ్యతిరేక లౌకిక పక్షాల ఐక్యత, అందులో కాంగ్రెస్ కూడా వుండాల్సిన అవసరం గురించి వైఖరి మార్చుకున్నదీ లేదు.

**నిరాధార ఆరోపణలెందుకు?**


కెసిఆర్, నితీశ్‌కుమార్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ వంటి వారు తామే ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అనేక కథనాలు వచ్చాయి. వామపక్షాలు తమ విధానాన్ని బిఆర్ఎస్ నాయకత్వానికి కూడా స్పష్టంగా చెప్పాయి. కెసిఆర్ తప్ప మిగిలిన వారు నెమ్మదిగా కలసి రావడంతో ఈ క్రమంలో 'ఇండియా' కూటమి ఏర్పడింది. ఇందులో ఏదీ కొత్త విషయం గానీ ఏకపక్షంగా లోలోపల జరిగింది కానే కాదు. "తెలుగు రాష్ట్రాలలో కమ్యూనిస్టుల ధోరణి వారి జాతీయ ప్రాధాన్యాలకు భిన్నంగా కనిపిస్తున్నది" అని ఒక తెలుగు పత్రిక సంపాదకుడు రాయడం నిరాధార ఆరోపణ. ఆ విధానాన్ని నిలబెట్టడం కోసమే వారు ఇంత ఓపిగ్గా క్లిష్ట పరిస్థితుల మధ్య పోరాడవలసి వచ్చింది. కమ్యూనిస్టులతో అవగాహన అంటూ ప్రతినిధులను పంపించి, తామే ఏకపక్షంగా ముగించి తమ అభ్యర్థుల జాబితా ప్రకటించిన బిఆర్ఎస్ నేతలు లేదా వారి మీడియా ఇప్పుడు ఇండియా కూటమిలో వామపక్షాల చేరిక వల్ల ఇలా జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదం. సూటిగా చెప్పలేని ఇరకాటం, కేంద్రం ఒత్తిడి వంటి రాజకీయ కారణాలు వుండొచ్చునని చాలామంది భావించడానికి కారణమదే. బిజెపిపై వున్న పెద్ద ఫిర్యాదే అది.

**సముచిత విధానంతో ముందుకు**

ఏ ఒక్కరోజు వామపక్షాలు తమ జాతీయ విధానాన్ని దాచిపెట్టుకోవు. బిజెపికి వ్యతిరేకంగా మరిన్ని లౌకిక పార్టీలను కలుపుకుని పోరాడాలనేది వామపక్షాల నికరమైన వైఖరి. ఆ మాటకొస్తే ఎ.పి లో వైసిపి, టిడిపి, జనసేన బిజెపికి అనుకూలంగా లోబడి వుండటంపై సిపిఎం ఎప్పుడూ విమర్శ ఆపింది లేదు. "ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ తన దుష్పరిపాలనతో ప్రజాందోళనలకూ అవకాశం కల్పిస్తున్నది. అయినా వారి తీరు అక్కడ నిస్పృహనే కలిగిస్తున్నది" అని పై సంపాదకుడు రాస్తున్నారు. నిజంగా ఆ మూడు ప్రాంతీయ పార్టీలు అసహన రాజకీయాలతో పరస్పర దూషణలలో మునిగి తేలుతూ నిజమైన సమస్యలను విస్మరిస్తుంటే వాటిపై పోరాడుతున్నది ప్రజల ఎజెండాను ముందుకు తెస్తున్నది వామపక్షాలు ప్రజా సంఘాలు మాత్రమే. మరి ఈయన చెబుతున్న నిస్పృహకు కారణమేమిటో అర్థం కాదు. బహుశా బిజెపి అండ కోసం నిరీక్షిస్తున్న పార్టీలతో కలసి పోతామని ప్రకటించాలని కోరుతున్నారేమో. ఎ.పి సిపిఐ విషయమై ఏవో ఊహాగానాలు కొందరు చేస్తే సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు తాము అలా భావించడం లేదని సమాధానమిచ్చారు. బిజెపితో కలసి పని చేసే పార్టీలతో వామపక్షాలు కలసే ప్రసక్తి వుండదని కూడా అన్నారు. ఈ జాతీయ విధానానికి ఏ రాష్ట్రం మినహాయింపు కాదు, ఇంత స్పష్టమైన విధానం, పారదర్శక వైఖరి వుండకూడదన్నట్టు కొందరు మాట్లాడడం మరీ విడ్డూరం. దాగుడు మూతలు ఆడాల్సిన అవసరం వామపక్షాలకేముంది? వారేదో బిఆర్ఎస్ గురించి భ్రమపడిందీ ఆశపడి భంగపాటుకు గురైంది అంతకన్నా లేదు. కరివేపాకులా తీసేశారనీ, పాలక పార్టీల ముందు మోసపోయారని కొందరు సానుభూతి వొలకబోయడం కూడా వృథా ప్రయాసే. ఇన్ని దశాబ్దాలలోనూ పాలక పార్టీల తీరు తెన్నులు, తమ స్వంత వైఖరిని ఉద్యమాలనూ కాపాడుకోవలసిన అవసరం కమ్యూనిస్టులకు తెలియవనుకోవడం పొరబాటు. ఏదోలా పొత్తు పెట్టుకోవడమే పరమార్థమైతే ఇంత చర్చ వుండేదే కాదు. అలాగే ఇప్పుడు ఏం జరగాలనేది కూడా రాజకీయ పరిణామాలను అవకాశాలను విధానపరంగా నిర్ణయించుకుంటాయి. ఈ క్రమంలో ఎవరు నేర్చుకోవలసింది వారే నేర్చుకోకతప్పదు. ప్రమాదకరమైన ప్రతీఘాత శక్తులతో పోరాడవలసిన కర్తవ్యం, మతోన్మాదాన్ని నిరోధించాల్సిన సవాలు తీవ్రత తక్కువ చేస్తూ ప్రజాస్వామిక శక్తులను అవహేళన చేయడం తగని పని.

## కలిసుందాం !

నే స్తమా
నిన్నా మొన్నా ప్రపంచమంతా
నిండు మానవతా సంద్రమై ఉన్నప్పుడు
నువ్వూ నేనూ దోస్తులమే
మెరుస్తూ వెలుగులు పంచే శక్తులమే
నేడూ రేపూ ప్రస్తుతమంతా
మార్కెట్ ఎడారిగా మారిన వేళ
నువ్వూ నేనూ వస్తువులం
మానవులం.. ఇసుక రేణువులం
కాస్తా తలెత్తి చూస్తే తెలిసొస్తుంది
దుస్తులకే కాదు మన మస్తిష్కాలకూ
ధరల పట్టీలు వేలాడుతున్నాయి
ఇష్టాయిష్టాల సమస్త భావాలపై
సమూహ మైకపు ప్రభావాలున్నాయి
నిన్నూ నన్నూ వేరుగా చూపే, దూరం పెంచే
అగాధాలున్నాయి.. ఆధునిక వాదాలున్నాయి
సరేలే నేస్తం, వాస్తవాన్ని చూద్దాం
నిస్తేజం వదిలేద్దాం



ఎదురు గాలిని ఒడిసి పడితే
ఇసుక రేణువులే ఎగసిపడితే
బేహారి కళ్ళు మసకబారవా?
బజారు వ్యూహాలు బేజారు కావా?!

**– డా. డి.వి.జి.శంకర రావు, మాజీ ఎంపీ,**

## నిజ జీవిత చిత్రం

అటు సూర్యుడు లేక
ఇటు వర్షమూ రాక
ముసురుకుంది ఆకాశం
మనిషి మనసులో దాగిన
ఆలోచనలు ఆవేశాలు
ఒక రూపం ధరించేలోపు
బయటకు రానీయని
అవాంతరాలూ అంతే మరి
కదలనీయని నియంత్రణతో
మనిషి మనసు రాసుకునే
అక్షరాలని కలం దాటకుండా
దాటినా ఒక నిర్దిష్ట రూపాన్ని
ధరించనీకుండా దరి చేరకుండా
చేసే విచిత్ర బాహ్య చిత్రం
అంతరాంతరాల్లోని బాధని
దయతో ఎందుకు చూస్తుంది
అంతరాయం కలిగించడమే కద
తన నియమిత అర్థం పరమార్థం
అందుకే ఎదురేగి ఎదిరించి
తన రూపాన్ని తానే పొందాలని
చేసే ప్రయత్నమే నిజజీవిత చిత్రం!



**– జంధ్యాల రఘుబాబు**

## మదనగోపాలునికి ఏసీ బహుకరణ




నరసాపురం, ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక మదనగోపాలస్వామి దేవాలయానికి కార్నిజెంట్ వైస్ ప్రెసిడెంట్ యర్రమిల్లి కృష్ణప్రసాద్ సౌజన్యంతో యునైటెడ్ కాపు వనిత క్లబ్ ద్వారా ప్రముఖ శాస్త్రవేత్త రంగినీడి భరణి సుబ్బారావు 40 వేల రూపాయలు విలువైన ఏసీని సోమవారం బహుకరించారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సేవాతత్పరులు కృష్ణప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో వనితా క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ రాజ్యలక్ష్మి తెలిపారు. కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఆలయాన్ని సందర్శించే భక్తులు ఇబ్బంది పడకుండా ఏసీని బహుకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ సెక్రటరీ బండి నాగవెంకట స్వర్ణలత, ట్రెజరర్ రంగినీడి భరణి, జాయింట్ సెక్రెటరీ తోట భారతి, పుప్పాల ఉషా కమల, పుప్పాల శశికళ, కంచర్ల పుష్ప, సుంకర రాజకుమారి, గంటా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అగ్నికులక్షత్రియ సంఘం సహాయం



నరసాపురం, ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి) : రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హేమ జ్యోతి, అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి నవ్యలకు చికిత్స నిమిత్తం కువైట్ కు చెందిన ఎన్నారై అగ్నికుల క్షత్రియ సేవాసంఘం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం కువైట్ ఎన్నారై అగ్నికుల క్షత్రియ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ చైర్మెన్, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై భీమవరం ఇంపీరియల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హేమజ్యోతి కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలను, అనారోగ్యంతో బాధపడుతూ భీమవరం రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక నవ్య కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హేమజ్యోతి, నవ్యలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కువైట్ ఎన్నారై అగ్నికుల క్షత్రియ సేవాసంఘం కార్యవర్గ సభ్యులు తిరుమాని దుర్గాప్రసాద్, మోకా ఏడుకొండలు వర్మ,, కొప్పాడి శ్రీను, తిరుమాని శ్రీను, తిరుమాని చిట్టిబాబు, తారాడి శివ, కొప్పాడి విజయ్, వాతాడి రమేష్, కొపనాతి భీమరాజు, వాటాల రామారావు, నరసాపురం నియోజకవర్గ అగ్నికుల క్షత్రియ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## మన దేవాలయం - మన హక్కు



మచిలీపట్నం టౌన్ ఆగస్టు 28 ప్రజా పాలన: హిందూ దేవాలయాల పాలకమండలిలో మరియు ఉద్యోగస్తులను అన్యమతస్థులను, నిందితులను నియమించడాన్ని నిరసిస్తూ ఆగష్టు 28 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల వద్ద బిజెపి ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న సంతకాల సేకరణ( మన దేవాలయం - మన హక్కు.) కార్యక్రమం లో భాగంగా ఈ రోజు మచిలీపట్నం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి గుడిలో బీజేవైఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో యువ మోర్చా కృష్ణాజిల్లా అధ్యక్షుడు నాగలింగం అయోధ్య రామచంద్రరావు మాట్లాడుతూ , రాష్ట్రం లో ఎన్నడూ లేనివిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో హిందూ దేవాలయాల మీద దాడులు జరగడం చాలా బాధాకరమైన విషయం. హిందూ దేవాలయాలను కాపాడుకోవడం మన బాధ్యత గా భావించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ఆదేశాలమేరకు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాతంగా ఉన్న ప్రతి దేవాలయం లో మన దేవాలయం మన హక్కు కింద సంతకాలు సేకరించడం జరిగింది. హిందూ దేవాయాలలో అన్య మతాలకు సంబంధించిన వారిని పాలకమంలి లో గాని ఎంప్లాయిస్ లో గాని అన్యమతస్తులకి ఎవ్వకుండ హిందూకి కే ఆ యొక్క పదవులు ఇవ్వాలి అని తెలుపుతూ సంతక సేకరణ చేశాం అని తెలిపారు. %×ఱ% కర్యకరము లో బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ పి శ్రీనివాస్ మహదేవ మూర్తి ,గంట సతీష్ సుబ్బారావు వెన్నదుర్గ వీరమల్లు అభినందన ,ప్రసన్న కుమార్ అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఫోరమ్ తీర్పులు అమలు చేయని ఎల్.ఐ.సి. సీనియర్ డివిజనల్ మేనేజర్ అరెస్ట్ కొరకు పిటిషన్లు దాఖలు...

### సెప్టెంబర్ 27న హాజరుకావాలని కమిషన్ ఆదేశాలు

మచిలీపట్నం టౌన్ ఆగస్టు 28 ప్రజా పాలన : తిరస్కరణకు గురైన రెండు ఎల్ఐసి పాలసీల సొమ్ముని 30 రోజులలో నామినీకి చెల్లించాలని కృష్ణాజిల్లా వినియోగదారుల కమిషన్ -1 ఆదేశం దిక్కరించిన ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ ను అరెస్టు చేయాలని దాఖలైన రెండు పిటిషన్లను జిల్లా వినయదారుల కమీషన్ సోమవారం విచారణ స్వీకరించి ఎల్ఐసి డివిజన్ మీదకు నోటీసులు జారీ చేసి సెప్టెంబర్ 27వ తారీఖున హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. బందరు మండలం సీతారాంపురం గ్రామం చెందిన మురాల వీర వెంకట జగన్ మోహన్ రావు(57) అనే ఉపాధ్యాయుడు జీవించి ఉండగా మచిలీపట్నం ఎల్ఐసి లో ఐదు లక్షల రూపాయలకు మరియు లక్ష రూపాయలకు రెండు ఎల్ఐసి పాలసీలు తీసుకుని తన భార్య పద్మావతిని నామినీగా ఉంచారు. జగన్మోహన్రావు ప్రమాదవశాత్తు మరణించారు. ఎల్ఐసి వారు పాలసీలో తప్పులున్నాయంటూ క్లైమ్ ఇవ్వడానికి నిరాకరించారు. జగన్మోహన్ రావు భార్య పద్మావతి న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ద్వారా జిల్లా వినియోగదారుల కమిషన్ లో రెండు కేసులు దాఖలు చేశారు. ఉభయ పక్షాల వాదనలు విన్న పిదప జిల్లా వినియోగదారుల కమిషన్ ఫిర్యాదు పట్ల న్యాయం ఉందని ఎల్ఐసి వారు పాలసీ తిరస్కరించడం సరైనది కాదని తీర్పు చెపుతూ 30 రోజుల్లోపు రెండు పాలసీలు అమౌంట్లు 9 శాతం వడ్డీతో కోర్ట్ ఖర్చులు తో సహా చెల్లించాలని తీర్పులు చెప్పారు.కానీ ఎల్.ఐ.సి వాళ్లు స్పందించలేదు. పద్మావతి లీగల్ నోటీసు పంపిన ఎల్ఐసి అధికారులులో చలనం రాలేదు. ఎల్ఐసి వారి నిర్లక్ష్యానికి మరియు వినియోగదారుల కమీషన్ తీర్పులు అమలు చేయనందుకు మచిలీపట్నం ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ ను అరెస్టు చేయాలంటూ పద్మావతి దాఖలు చేసిన రెండు వేరువేరు పిటిషన్ లును వినియోగదారుల కమిషన్ విచారణ స్వీకరించి సోమవారం నోటీసులు జారీ చేసింది.

## ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దృక్పథంతో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నాం: జిల్లా ఎస్పీ



మచిలీపట్నం ఆగస్టు 28 ప్రజా పాలన:నిత్యజీవితంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యకు పరిష్కారం కోసం వెనువెంటనే గుర్తుకు వచ్చేది పోలీస్ శాఖ అని, అలాంటి నమ్మకంతో ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు చట్ట పరంగా న్యాయం అందించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జాషువా ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి ప్రజలు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి మీ సమస్యలు చట్టపరిధిలో నిర్ణీత సమయంలోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈరోజు స్పందన కార్యక్రమానికి మొత్తం 38 ఫిర్యాదులు రాగా, అవనిగడ్డ నుండి సరోజినీ అనే వృద్ధురాలు వచ్చి వయసు మీద పడడంతో తన భర్త మరణించగా కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నానని, 2016 సంవత్సరంలో తన భర్త అనారోగ్య సమస్య కారణంగా వైద్య ఖర్చులకు అవసరమై డాబా ఇంటిని అమ్మడం జరిగింది. అయితే నా రెండో కుమారుడు ఆ ఇంటిని అమ్మడానికి మీకు అధికారం లేదని తరచూ నా వద్దకు వచ్చి నానా దుర్భాషలాడుతూ వేధిస్తున్నాడని తల్లి నని కూడా చూడకుండా కొడుతున్నాడని తన నుండి ప్రాణహాని ఉంది కావున రక్షణ కల్పించి న్యాయం చేయమని ఫిర్యాదు. అవనిగడ్డ నుండి సుకుమారి అనే మహిళ వచ్చి తన భర్త తాను ఇరువురు కలిసి కారులో వెళ్తుండగా ఇద్దరు యువకులు నిర్లక్ష్యంగా వచ్చి పల్సర్ బైక్ తో తమ యొక్క కారును ఢీకొట్టారని అదేమని అడిగినందుకు తన భర్తను కొట్టి, గర్భంతో ఉన్నానని కూడా చూడకుండా తనపై కూడా చేయిచేసుకున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు .ఉయ్యూరు నుండి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి వచ్చి తన కుమారుడు ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూ ఉండగా అదే కళాశాలలో పనిచేస్తున్న తన దగ్గర బంధువు, తన కుమారుడు ఏ ఒక్క సబ్జెక్ట్ మీ అబ్బాయి ఫెయిల్ అవ్వకుండా చూస్తానని దానికొంత డబ్బు చెల్లించాలని చెప్పి నా దగ్గర నుండి కొంత డబ్బు తీసుకున్నాడని, తర్వాత మా డబ్బులు ఇచ్చేయమని అడుగుతుంటే ఎటువంటి సమాధానం చెప్పకుండా మమ్మల్ని బెదిరిస్తున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు మచిలీపట్నం నుండి సుజాత అనే మహిళ వచ్చి తనకు ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని అయితే తన భర్త అదనపు కట్నం కోసం తీవ్ర హింసిస్తున్నారని, అడిగినంత కట్నం తీసుకురాలేదని తరచూ అత్తామామలతో కలిసి నాన వేదింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించి తప్పకుండా న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు.

## సంస్కరణలకు అద్యుడు ఎన్టీఆర్



నరసాపురం, ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహానాడు మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ తెదేపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమాన్ని సోమవారం నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామంలో నిర్వహించారు. నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పార్టీ నాయకులు, మహిళా నేతలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాన్ని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, డాక్టర్ రాజ్యలక్ష్మిలు మాట్లాడుతూ మహిళలు, రాష్ట్ర అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. మేనిఫెస్టోలో వైసీపీ ఇచ్చిన 90 శాతం హామీలు ఇంకా నెరవేర్చలేదని వారు ఆరోపించారు. ఈయాత్రతో మహిళల్లో చైతన్యం వస్తుందని తెలిపారు. ఆ దిశగానే ఈ యాత్ర సాగుతుందని వివరించారు. నందమూరి తారకరామారావు స్మారకంగా కేంద్ర ప్రభుత్వం 100 రూపాయల స్మారక నాణాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల మంచి పరిణామమని అన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక సంస్కరణలకు ఆద్యుడిగా ఎన్టీఆర్ నిలిచిపోతారని అన్నారు. స్మారక నాణెం పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వాతాడి ఉమా మహేశ్వరరావు, వందే రామకృష్ణ, చెల్లబోయిన కనకదుర్గ, చెల్లబోయిన రమేష్, యర్రంశెట్టి వేణు, యర్రంశెట్టి సత్యనారాయణ, పి చిట్టిబాబు, యర్రంశెట్టి చింతారావు, కె బ్రహ్మం, యర్రంశెట్టి నాని, ఆకన పుల్లారావు, తిరుమాని శశిదేవి, గుడాల సునీత, దొంగ రామలక్ష్మి, బస్వాని నాగమణి, షేక్ యూనిస్ బేగం, షేక్ లాలు, నల్లూరి సూర్యనారాయణ, గుత్తుల రాధాకృష్ణ, నాగిడి రాంబాబు, వేగి కుమార్, దొంగ మురళి, బైనపాలెం శివశంకరరావు, కొప్పర్తి రాజు, కొట్టు సత్యనారాయణ,ఒడుగువడ్డికాసులు పాల్గొన్నారు.

## శిలీంద్ర సంహారిణి ట్రై కలర్ ను విడుదల చేసిన బెస్ట్ ఆగ్రోలైఫ్



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : అగ్రోకెమికల్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఈనెల 22 నుండి 24 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీఏఎల్ యొక్క తాజా శిలీంద్ర సంహారిణి ట్రై కలర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలులో 600 కంటే ఎక్కువ మంది డీలర్‌లు, గుంటూరు నుండి 1250 మంది కంటే ఎక్కువ డీలర్‌లు పాల్గొన్నారు. సరికొత్త ఆవిష్కరణ ట్రై కలర్ ప్రయోజనాలను డీలర్లకు ఈ కార్యక్రమంలో పరిచయం చేశారు. దీని ప్రత్యేక కూర్పు కారణంగా అగ్గి తెగులు , బూజు తెగులు, స్కాబ్, ఆల్టర్నేరియా వంటి విస్తృతమైన పంట వ్యాధులను సమర్థవంతంగా నిరోధిస్తుంది. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఆగ్రోలైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విమల్ కుమార్ అలవాది, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్బీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి పటిష్ట చర్యలు

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు డిప్యూటీ మేయర్ తో కలిసి ఆహా క్యాంటీన్ ప్రారంభం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : మహిళల స్వయం ఉపాధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 58వ డివిజన్ అజిత్ సింగ్ నగర్లో మెప్మా మరియు వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ ను డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ మహిళ స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల్లో సాధ్యమైనంత ఎక్కువ మందికి ఉపాధి చూపాలన్న లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇప్పటికే వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ వంటి కార్యక్రమాలతో మహిళల స్థిరమైన జీవనోపాధికి ప్రభుత్వం బాటలు పరిచినట్లు వెల్లడించారు. అలాగే పట్టణ ప్రజలకు సరసమైన ధరలకు రుచికరమైన, శుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఆహా క్యాంటీన్ల ఏర్పాటు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని మూడు సర్కిల్స్ నందు మూడు క్యాంటీన్లను పైలట్ గా ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. 'ఆహా' క్యాంటీన్ల యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చే సంఘ సభ్యులకు రూ. 13 వేల చొప్పున ప్రభుత్వం తరపున అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మొత్తాన్ని ప్రతినెలా రూ. 500 చొప్పున 26 సులభ వాయిదాలలో క్యాంటీన్ల నిర్వాహకులు సంబంధిత పట్టణ సమాఖ్య ఖాతాకు జమచేసేలా వెసులుబాటు కల్పించినట్లు తెలియజేశారు. నగర ప్రజలందరూ ఈ ఆహా క్యాంటీన్లను సద్వినియోపరచుకోవలసిందిగా మల్లాది విష్ణు కోరారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, టెక్నికల్ ఎక్స్ పర్ట్ మహాలక్ష్మి, నాయకులు అఫ్రోజ్, ఉమ్మడి వెంకట్రావు, కృష్ణ, శోభన్, నేరెళ్ల శివ, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## యలమంద గ్రామ దళితులకు న్యాయం జరిగేనా: జిల్లా విజిలెన్స్ మెంబెర్ కోట సుబ్బు మాదిగ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 28 (ప్రజా పాలన ప్రతినిధి.): యలమంద గ్రామానికి చెందిన ఎస్సీలకు 2008 లో 4 ఎకరాలు భూమిని భూమి కొనుగోలు పథకం ద్వారా ఇవ్వటం జరిగింది ఆ భూమి సాగు చేసుకుంటూ జీవినం కొనసాగిస్తున్నారు అదే క్రమంలో ఉప్పలపాడు గ్రామానికి చెందిన పడిగల రెడ్డి అనే వ్యక్తి దళితులు సాగు చేస్తున్న భూమిని 2013 లో ట్రాక్టర్ పెట్టి తొక్కించి ప్రైవేట్ వ్యక్తుల ను పెట్టి కులం పేరుతో వాళ్ళను దుశించి ఇబ్బంది పెట్టిన పరిస్థితి పడిగల రెడ్డి ది అప్పటి నుండి యలమంద గ్రామ దళితులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్న క్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ప్రయెజనం లేక పొఇంది పల్నాడు జిల్లా ఏర్పాటు అయినా తరువాత నూతనంగా వచ్చిన గౌరవ కలెక్టర్ లోతేటి శివ శంకర్ స్పందన కార్యక్రమం లో దళితులు అర్జీ పెట్టుకోవడం జరిగింది వెంటనే ఫిల్డ్ మీదకు నరసరావుపేట ఆర్డిఓ ని ని, నరసరావుపేట ఎమ్మార్వో ని పంపించడం జరిగింది వాళ్ళ సమక్షంలో నే ప్రభుత్వ సర్వేయర్ తో హద్దులు చూపించు రాళ్లు వేయడం జరిగింది ఆ మరుసటి రోజు ఉప్పలపాడు గ్రామానికి చెందిన పడిగల రెడ్డి అనే అతను కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు ను పెట్టి హద్దు రాళ్లను తీసివేయడం జరిగింది మా హద్దు రాళ్లు ఎందుకు తీసేసావ్ అని అడగగా ఈ పొలం నాది అని బుకయిస్తు కులం పేరు తో దుశించడం జరిగింది వెంటనే పడిగల రెడ్డి అనే అతను మీద మేము కేసు పెట్టడం జరిగింది సదరు పల్నాడు జిల్లా పోలీస్ యంత్రాంగం పడిగల రెడ్డి మీద పెట్టిన కేసు ను ఇంతవరకు చర్యలు లేకుండా పోయాయి అని పల్నాడు జిల్లా యస్సి ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ మెంబెర్ సుబ్బు మాదిగ మాట్లాడారు ఈరోజు సదరు పొలం విషయం పై గౌరవ కలెక్టర్ గారిని కలిసి స్పందన కార్యక్రమం లో అర్జీ ఇవ్వడం జరిగింది కలెక్టర్ దళితుల సాగు చేసుకుంటున్న పొలానికి హద్దులు తీసేసి వాళ్ళని దుర్భాషాలాడిన పడిగల రెడ్డి పై చర్యలు ఆర్డిఓ, తీసుకోవాలని నరసరావుపేట నరసరావుపేట %ఋూా% కి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

## రైతుల బోర్లు దగ్గర కేబుల్ వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం ..!



మడకశిర, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో శివపురం లో నివసిస్తున్న రమేష్ అనే రైతుకు సంబంధించిన వ్యవసాయ బోరు దగ్గర రాత్రి పూట గుర్తుతెలియని వ్యక్తులు తన బోరు కేబుల్ దొంగలించుకొని వెళ్లారని ఆయన తెలిపారు.నెల రోజుల కిందట కూడా మున్సిపల్ శాఖకు సంబంధించిన రెండు బోర్లు కేబుల్ వైర్లు ... రమేష్ అనే రైతుకు సంబంధించిన వ్యవసాయ బోరు కేబుల్ వైర్లను కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు .మండల పరిధిలోని ఆమిదాల గొంది పంచాయతీలో కూడా రైతుల బోర్లు కేబుల్ వైర్లు కూడా దొంగలించినట్లు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతుల బోర్ల వద్ద నున్న కేబుల్ వైర్లను తొలగించే గుర్తుతెలియని వ్యక్తులను పట్టుకుని రైతులకు న్యాయం చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు .

## నిత్యవసరాల ధరలు దిగిరావాలంటే జగన్ దిగిపోవాల్సిందే: టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి భవి ష్యత్తు గ్యారంటీ పథకంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పట్టణ పరిధిలోని 9వ వార్డులో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిత్యవసర ధరలు దిగిరావాలంటే జగన్ దిగిపోవాల్సిందేనన్నారు. ప్రజల ఆదాయాన్ని పెంచేం దుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిత్యవసర వస్తువుల ధరలు విప రీ తంగా పెంచి ప్రజలు పస్తులుండే పరిస్థితి సృష్టించింది అన్నారు. ఐదేళ్ల టిడిపి పాలనలో పేద మధ్యతరగతి ప్రజల క్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, 9 వ వార్డ్ కౌన్సి లర్ పేరం సైదేశ్వర రావు, నకిరికంటి వెంకట్, వేదులా పురి సైదా, కర్ల జోజి, మొగిలి శ్రీను, కేళి నాగేశ్వర రావు, చిలుకూరి కార్తీక్, షేక్ షరీఫ్, చెరుకూరి నాగ రా జు, షేక్ మౌలాలి, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు

## ప్రత్తిపాడులో బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో రాజా కింగ్ బాబు రాజు గృహ ఆవరణలో ఓటరు చేతన మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి బీజేపీ సమావేశంలో సీనియర్ నేత, ప్రత్తిపాడు నియోజక వర్గ ఎన్నికల కార్యక్రమం పార్టీ ఇంఛార్జి సింగిలిదేవి సత్తిరాజు అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిలిదేవి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు నియోజకవర్గంలో అన్ని బూత్లకు పార్టీ బి ఎల్ ఏ లు లిస్టులు తయారు చేయాలని, 18 సంవత్సరాలు దాటిన యువతీ,యువకులను గుర్తించి ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే విధంగా కార్యకర్తలు, నాయకులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని ,ఫారం 6,7,8 ల వినియోగం లో అవగాహన పెంచుకోవాలని సత్తిరాజు తెలిపారు. బూత్ కన్వీనర్లు ఓటరు లిస్టులో పేర్లు సరిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ సంయోజక్ దాకే కృష్ణారావు,జిల్లా కార్యదర్శులు కొల్లా శ్రీనివాస్,గంటా బాలుదొర,కర్రి ధర్మరాజు, వెలుగూరి హరే రామ్,గట్టిం వెంకటరమణ,రెడ్డి లోవరాజు, గున్నాబత్తుల రాజబాబు, పడాల నాగేశ్వరరావు,కించు జోగిరాజు,మదినే బాబ్జీ,కందా వీరాస్వామి,ఈగల వెంకటేశ్వరరావు,పెట్ల కొండబాబు,సాపసెట్టి లోవరాజు,కురాకుల రాజా,బండారు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ క్లినిక్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 28( ప్రజా పాలన ప్రతినిధి.): ంగంగుంటలోని గవర్నమెంట్ హాస్పటల్ లో %EHS-OPD% దీర్ఘకాలిక వ్యాధుల ఓపిడి ద్వారా డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్.పల్నాడు జిల్లాకు నరసరావుపేట లింగంగుంటలోని గవర్నమెంట్ హాస్పటల్ లో %జుూ-ౡాణ% ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ క్లినిక్ కార్యక్రమానికి హాజరైన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్, నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలిసి ప్రారంభించారు..అనంతరం హాస్పిటల్ వార్డులో ఉన్న పేషెంట్లు స్వయంగా వెళ్లి సందర్శించారు వార్డులో వివిధ వైద్య సేవలు అందుతున్నాయా లేవా అని డాక్టర్ల పనితీరుని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో %జుూ-ౡాణ% ద్వారా అందిస్తున్న వైద్య సేవలు సోమవారం- గ్యాస్ట్రో ఎంట్రాలజీ, మంగళవారం- జనరల్ మెడిసిన్, బుధవారం- గుండె మరియు కిడ్నీ, గురువారం- ఎముకలు న్యూరాలజీ జనరల్ మెడిసిన్, శుక్రవారం- చర్మవ్యాధులు మరియు జనరల్ మెడిసిన్, శనివారం- పిల్లలు మరియు జనరల్ మెడిసిన్ ఈ గవర్నమెంట్ హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా డిసిహెచ్ రంగారావు , వివిధ వైద్య అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యని పరిష్కరించండి మహాప్రభో..



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : హైకోర్టు ఆదేశాలు ఇచ్చి 18 నెలలు గడిచినా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జె.అన్నవరం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూమి 36మందికి ఎందుకు పంపిణీ చేయడం లేదని ఏలేశ్వరం తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావునాయకత్వంలో దళితులు ధర్నా నిర్వహించి తహశీల్దార్ జి.చిన్నారావుకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ జె.అన్నవరం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూమి వలస భూస్వామైన మాజేటి జగన్మోహన్రావు తదితరులు 9ఎకరాల 9సెంట్ల భూమిని ఆక్రమించుకుని తన సొంత పొలంలో కలుపుకుని వలస భూస్వామి కుటుంబ సభ్యులు తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకుని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. భూమిని అనుభవిస్తున్న బాధితులు హైకోర్టుని ఆశ్రయించారని,హైకోర్టు 18నెలల క్రితం 36 మంది నిరుపేదలకు ప్రభుత్వ అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకుని పంపిణీ చేయమని ఆదేశాలు ఇచ్చినా రెవెన్యూ అధికారులు కాలయాపన ఎందుకు చేస్తూన్నారని మండిపడ్డారు. ఇదే విషయంపై గతంలో స్థానిక పలువురు తహాశీల్దార్లకు వినతిపత్రాలు అందచేయడం జరిగిందని,తహాశీల్దార్లు మారుతున్నారు తప్ప సమస్య సమస్యాత్మకంగానే ఉందని ఫైరయ్యారు.ప్రస్తుత తహాశీల్దార్ 15 రోజుల్లో సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని లేనిచో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మసిరపు రాజారావు,ఎద్దు బుజ్జమ్మ, గిరిజన సంఘం నాయకులు మాడెం బాబి, ఎదురుపల్లి రూపాలయ్య,బీసీ నాయకులు వల్లి కొండయ్య, ఎద్దు అర్జునడు, పాకా వెంకటలక్ష్మి,పాకా లోవ బాబు, గుడాల సీతమ్మ, మిరప లక్ష్మి,బిన్నోజు రూపులమ్మ, గడ్డం నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ ప్రభుత్వ భూములపై హైకోర్టు తీర్పుని అమలు చేయాలి



పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట. ఆగస్టు 28.(ప్రజా పాలన ప్రతినిధి.): వినుకొండ ప్రభుత్వ భూములపై హైకోర్టు తీర్పుని అమలు చేయాలని స్పందనా లో ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు వివిధ రాజకీయ పార్టీలు.సోమవారం ప్ప పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందనలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కలిసి స్పందన ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ భూమిని 175 ఎకరాలు ఆక్రమించిన వినుకొండ శాసనసభ్యులు బోల్ల బ్రహ్మనాయుడు మరియు మూల్పురి ఆగ్రాటెక్ సంస్థ వారు సహకరించిన రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లోకాయుక్తలో సురభి వెంకటేశ్వర్లు గౌరవ హైకోర్టులో ప్రజావ్యాజ్యం వేసిన కిర్తిపాటి వెంకటేశ్వర్లు వారికి కూడా ఒత్తిళ్లు మొదలవుతున్నాయని వారికి వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఏదైతే మూడు నెలల వ్యవధిలో ప్రభుత్వ భూములు పై విచారణ జరిపి ఆ భూములను స్వాధీన పరుచుకోవాలని ఇచ్చిన తీర్పు మేరకు త్వరితగతిన అమలు చేయాలని, నియోజకవర్గంలో నూజెండ్ల మండలం తలార్లపల్లి పంచాయతీ దాట్లవారిపాలెం గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కూడా 646/4 సర్వే నెంబర్లు సుమారు 123 ఎకరాలు ఆక్రమించారని సంవత్సరాల తరబడి పోరాటం చేస్తున్న ప్రజాసంఘాలకు ఫలితం లేదని ఇటువంటి విషయాలపై ప్రభుత్వం స్పందించి నియోజకవర్గం లో ఆక్రమణకు గురైన భూములను గుర్తించి ఆ భూములను స్వాధీనపరచుకొని భూమిలేని పేదలకు పంచాలని కోరడం జరిగింది లేనిపక్షంలో కోర్టు ధిక్కరణ కింద ప్రతి ఒక్కరూ ముద్దాయిలు అవుతారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది స్పందన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భూ పోరాట కమిటీ కన్వీనర్ కోట నాయక్,PDM రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వరరావు,జై భీమ్ భారత పార్టీ పల్నాడు జిల్లా సమన్వయకర్త నరసరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ డా గోదా జాన్ పాల్, జనసేన పార్టీ పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సంక శ్రీనివాసరావు,MCPIU జిల్లా కార్యదర్శి రెడ్ బాషా, ఎంఐఎం జిల్లా కార్యదర్శి మస్తాన్వలి,MCPI జిల్లా అధ్యక్షుడు ఓర్సు కృష్ణ, మాల మహానాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదాబాల,MRPS సీనియర్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, మాల మహానాడు నాయకులు పిడుగు విజయ్, వినకొండ మండల కార్యదర్శి పిడతల రాజా, పిడతల అంకారావు సీనియర్ నాయకులు నల్లపాడు రామారావు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలి

**ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు**




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది ఆవుల ప్రవీణ్ కుమార్ పై ఈ నెల 21వ తేదీన జరిగిన క్రూరమైన దాడిని ఖండించడంతో పాటు ఇదే నెల 25వ తేదీన వీరవల్లి పోలీస్ స్టేషన్లో మరొక న్యాయవాది తగరం కిరణ్ బాబుపై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులకు హాజరు కాకూడదని బార్ ఎగ్జిక్యూషన్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. న్యాయవాది ఆవుల ప్రవీణ్ కుమార్ క్రూరంగా దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ తరపున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముద్దాయిలపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకొని ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అడ్వకేట్స్ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య,గౌరవ అధ్యక్షులు కొల్లా వీర్రాజు, జనరల్ సెక్రటరీ బొంగుళూరి మధుబాబు,వైస్ ప్రెసిడెంట్ మళ్ళ గంగాధరరావు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,చీఫ్ అడ్వైజర్ కిలపర్తి శ్రీనివాస్, బిల్డింగ్ కమిటీ చైర్మన్ పలివెల నాగేంద్రరాజు,లేడీ రిప్రజెంటేటివ్ మాదాల మంజూష,సీనియర్ న్యాయవాదులు రమణ వెంకట్రావు,రాజాల చిట్టిబాబు, పిల్లి బలరాముడు,ఆకుల హరిబాబు,సోము గౌరి శంకర్, ఆకాశపు కేశవ నాగమల్లేశ్వరరావు,బండారు నరసింహారావు,సామంతుల అజయ్,బోడపాటి అశోక్ కుమార్,వేగి భద్రం,రెడ్నం వెంకటరెడ్డి,రాజాల సీతారామరాజు పాల్గొన్నారు.

## మన దేవాలయం మన హక్కు కార్యక్రమంలో సంత కాల సేకరణ



నందిగామ ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి భారతీ య జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిపిలుపుమేరకు జిల్లా అధ్యక్షు లు బబ్బురి శ్రీరామ్ పర్యవేక్షణలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో మన దేవాలయం. మన హక్కు హిందూ దేవాలయాల పా లకమండలిలో అన్యమత స్తులను నియమించడాన్ని నిరసిస్తూ హిందూ బంధువులందరూ చేపట్టిన సంత కాల సేకరణ కార్యక్రమం రామలింగేశ్వర స్వామి దేవ స్థానం ముందు నిర్వహించడం జరుగుతుంది ఈ కా ర్యక్రమం మూడు రోజులపాటు నిరంతరంగా జరుగు తుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పులి పా టి లక్ష్మణరావు. కన్వీనర్ తొర్లికొండ సీతారామ య్య. మునగంటి కామేశ్వరరావు వందేమాతరం అశోక్. బా ధలు ఆంజనేయులు చిట్టెం వెంకటనారాయణ. ముర ళి అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుంది: బొజ్జల రిషిత రెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం లో భాగంగా రేణిగుంట మండలం, అత్తురు పంచాయతీ నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి గారి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి గారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితరెడ్డి గ్రామం లో పర్యటిస్తున్న సందర్భంలో ప్రతి ఇంటి వద్ద మహిళలు హారతులు పట్టి, సత్కరిస్తున్నారు. ఓ ఆడపడుచుగా ఆత్మీయత కనబరుస్తున్న గ్రామస్తులులి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ని ప్రజలకు వివరించారు. గ్రామం లో ప్రజలు కొంతమంది పెన్షన్ లు, రేషన్ కార్డు లు లేవని రిషిత రెడ్డి గారి దృష్టికి తీసుకొచ్చారు, తెలుగుదేశం ప్రభుత్వం రాగానే మొదటగా అందరికి రేషన్ కార్డులు, పెన్షన్ లు ఇపిస్తామని తెలిపిన రిషిత రెడ్డి గారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆహా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణంలోని వైయస్ఆర్ రైతు బజార్ %ం% ఫ్రూట్ మార్కెట్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండి తో క జగన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.40 కే భో జనం అందించడం మంచి పరిణామమన్నారు. పేద లకు, కార్మికులకు, కూలీలకు ఈ ఆహా క్యాంటీన్ ఎం తో ప్రయోజనకరమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారి, మార్కెట్లకు వచ్చే వారి, చిరు వ్యాపారుల ఆకలి తీర్చేందుకు పట్టణ పే దరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. రాష్ట్రంలోని పట్టణాల్లో గల స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వారికి ఆర్థిక సహా యం అందిస్తుందని చెప్పారు. ఆహా క్యాంటీన్ల యూ నిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చే సంఘ సభ్యులకు రూ.15 వేల చొప్పున ప్రభుత్వం అందజేసి క్యాంటీన్ నిర్వహణకు సహకరిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జయరాం, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

## లంచాలు, వివక్ష లేకుండా సుపరిపాలన: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

వీరులపాడు ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని జుజ్జూరు గ్రామంలో “గడపగడపకు –మన ప్ర భుత్వం” కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథ కాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారుఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ పునాదులు ప్రజల పట్ల ప్రేమలోంచి పుట్టా యని. పేదల కోసం తీసుకువస్తున్న విద్యా విప్లవంలో, వాళ్లకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో, వారి కోసం కట్టిస్తున్న ఇ ళ్లల్లో, గ్రామాల్లో ఎటువంటి లంచాలు, వివక్ష లేకుండా అక్కచెల్లెళ్లకు, రైతన్నలకు, అవ్వా తాతలకు, పిల్లలకు మంచి జరిగేలా అందిస్తున్న సేవల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన తీరు కనబడుతుందని చె ప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అ ధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స చివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొ న్నారు.

## స్పీచ్ కంటెస్టులో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డ్ పొందిన తిరుమాలి పాఠశాల విద్యార్థి నవ్యశ్రీ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ కలెక్టరేట్లో ఇండిపెండెన్స్ డే స్పీచ్ కంటెస్ట్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కేటగిరిలో జిల్లాలో మొదటి స్థానం గెలుపొందిన చిరంజీవి మాగాపు నవ్యశ్రీని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా, ఆర్ జె డి %ం% జిల్లా విద్యాశాకాధికారిణి శ్రీమతి జి. నాగమణి,రైస్ కోఆర్డినేటర్ జి.వి ప్రసాద్ చేతుల మీదుగా మెడల్,సర్టిఫికెట్,వెయ్యి రూపాయల నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ అండ్ ట్రైనింగ్ టీచర్ తూమురౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమాలి సర్పంచ్ శ్రీ సూతి వీర కృష్ణ ప్రసాద్,ఎంఇఓ అబ్బాయి,హెచ్ఎం బాబురావు విద్యార్థిని నవ్యశ్రీని,టీచర శ్రీనివాసరావుని అభినందించారు.

## నగిరి పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకునగౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రముఖులు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :చిత్తూరు జిల్లా నగరిలో జగనన్న విద్యాదీవెన కార్యక్రమానికి హాజరయ్యేందుకు తిరుపతి విమానాశ్రయానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి. భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డీ రామచంద్రారెడ్డి మరియు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం కలెక్టర్ వెంకటరమణ రెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డీ తదితరులు స్వాగతం పలికారు.

## ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి టౌన్,19వ వార్డ్ మంచినీళు గుంట దగ్గర ఉన్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు ఈ సంధర్భంగా శ్రీపవిత్ర రెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజు మా దృష్టికి వచ్చిన రోడ్ సమస్యను ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి నెల రోజుల లోపు రోడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభిస్తామని అక్కడి ప్రజలకు తెలియచేశారు. అంతేకాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకొని వస్తే తప్పక పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు,పట్టణ అధ్యక్షులు పగడాల రాజు,వార్డ్ ఇంఛార్జి మాధవ,శంకర్, జిలానీ,బాల,గోపాల్,రఫీ,రాజ, వినోద్,అరుణ్,రామయ్య,బావాజీ, గౌస్,కృష్ణ, వంశీ,ప్రసాద్,మురళి యాదవ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు

## రేణిగుంట విమానాశ్రయాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి కి సాదర స్వాగతం పలికిన.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, ఆగస్టు 28 (ప్రజాపాలన న్యూస్): చిత్తూరు జిల్లా నగరి పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ మోహన్ రెడ్డికి, తుడా ఛైర్మెన్, టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

## గుండాల రాకేష్ కు సాహిత్య సేవా పురస్కారం ప్రధానం చేసిన రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిళ్ళంగొల్ల శ్రీలక్ష్మి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏలూరులో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన గుండాల రాకేష్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిళ్ళ గొల్ల శ్రీలక్ష్మి " సాహితీ సేవా పురస్కారం" అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో తెలుగు భాషా గొప్పతనం పై కవితా గానం చేసిన రాకేష్ బిమాతృభాష, సాహిత్యం, కళా, సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధికి కవిత్వం ద్వారా చేస్తున్న కృషిని అభినందిస్తూ రాకేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సంబరాలలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాల నుండి కవులు పాల్గొన్నారు.

# గోకవరంలో పురాతన బ్రిటిష్ కాలం నాటి ఇరుకు వంతెనకు మోక్షం

### 120 సంవత్సరాల బ్రిడ్జి స్థానే 10 కోట్లతో క్రొత్త బ్రిడ్జి
### దేవి చౌక్ లో శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం
### బ్రిడ్జి శిలాఫలకం ప్రారంభం
### డిసెంబర్ నెలాఖరు నాటికి బ్రిడ్జి పనులు పూర్తి
### ఎంపీ వంగా గీత శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు







గోకవరం, ఆగస్టు 28.ప్రజా పాలన: గోకవరంలో పురాతన బ్రిటిష్ కాలం నాటి ఇరుకు వంతెనకు మోక్షం కలుగుతుందని 120 సంవత్సరాల కాలం నాటి బ్రిడ్జి స్థానే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయని డిసెంబర్ నెలాఖరు నాటికి బ్రిడ్జి పనులు పూర్తి అవుతాయని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. సోమవారం ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవిచౌక్ సమీపంలోని తానా సెంటర్ వద్ద కొత్తగా నిర్మించబోయే బ్రిడ్జికి సంబంధించిన శిలాఫలకాన్ని ఎంపీ వంగా గీత విశ్వనాథ్ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించి శంకుస్థాపన చేశారు. తొలుత ఎంపీ వంగా గీత విశ్వనాథ్, శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ తదితరులు దేవి చౌక్ లో కొలువైయున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రిడ్జి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగ గీత విశ్వనాథ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పురాతన బ్రిటిష్ కాలం నాటి ఇరుకువంతెన వద్ద ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఇటి మైదాన ప్రాంత ప్రజలతో పాటు అటు ఏజెన్సీ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నా రు అన్నారు. రాజమహేంద్రవరం నుండి విజయనగరం వెళ్లేందుకు గోకవరం ప్రధాన రహదారిగా మారడంతో కొత్త వంతెన నిర్మాణానికి కొత్తగా 516 ఈ హైవే బ్రిడ్జి కి శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. కొత్తగా 516 ఈ, కాకినాడ 516 ఎఫ్ నూతన హైవే లను మన ప్రాంతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చి సహకరించారు అన్నారు. నూతన హైవేస్ రావడానికి కేంద్ర ప్రభుత్వం తో పాటు కేంద్ర మంత్రి నేషనల్ హైవే శాఖ మంత్రి గర్కారి సహకరించారని ఎంపీ వంగా గీత విశ్వనాథ్ తెలిపారు. రాజమహేంద్రవరం నుండి విజయనగరం హైవే రోడ్డు మంజూరు అవ్వడంతో బ్రిడ్జిలు కూడా వస్తుందని ఆశించినప్పటికీ ఆ రహదారికి బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రజల్లోనూ , ప్రజాప్రతినిధుల్లోనూ ఆందోళన నెలకొన్నమాట వాస్తవమే అన్నారు. మండల ప్రజాప్రతినిధుల కోరిక మేరకు శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గోకవరంలో బ్రిడ్జి నిర్మాణం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయ్యన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్పెషల్ రిక్వెస్ట్ కింద రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తే రోడ్డుతో కలిపి బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రప్రభుత్వం 10 కోట్ల రూ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాకినాడ పార్లమెంటు పరిధిలోని జగ్గంపేట నియోజకవర్గం లో నేషనల్ హైవే రోడ్లకు ( ఎల్ హెచ్) సంబంధించి 4000 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే గోకవరంలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి అధికారులతో చర్చించి ఎవరికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు అవసరమైతే అదనపు గ్రాంట్ ను ఎల్ హెచ్ నుండి నిధులు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు),రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపీటీసీ సభ్యులు తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, నరాల శెట్టి గౌతమి, ఉనికూరి ఆసరమ్మ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల వసంతి అనిల్, భత్తుల నరసింహారావు, పీఏ సిఎస్ చైర్మన్ గాజింగం సత్తిబాబు, గోకవరం సర్పంచ్ కొమరం శ్రావణి (బుజ్జి), ఉపసర్పంచ్ అల్లాడ రాంబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెన ద్వారా 33. 843 మంది విద్యార్థులకు 30.23 కోట్లను జమ చేసిన జగన్

### నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ . గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 28 (ప్రజా పాలన ప్రతినిధి.):"జగనన్న విద్యా దీవెన" పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ఏప్రిల్- జూన్ 2023 త్రైమాసికానికి పల్నాడు జిల్లా గాను 37,012 మంది విద్యార్థులకు గాను రూ. 30.23 కోట్లను 33,843 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న సీఎం జగన్ వర్చువల్ కార్యక్రమానికి హాజరైన.- నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్. .పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టర్ వారి కార్యాలయంలో లి"జగనన్న విద్యా దీవెన"లి పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ కార్యక్రమానికి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్ కలిసి హాజరయ్యారు. చిత్తూరు జిల్లా నగరిలో లి"జగనన్న విద్యా దీవెన"లి ఏప్రిల్%--%జూన్ 2023 త్రైమాసికానికి 9,32,235 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ నగదు సీఎం వైయస్ జగన్ ప్రారంభించారు. 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.680.44 కోట్లు రూపాయలు బటన్ నొక్కి విడుదల చేసిన సీఎం వైఎస్ జగన్ గారు. అనంతరం పల్నాడు జిల్లా గాను 37,012 విద్యార్థులకు 33,843 తల్లుల ఖాతాల్లో 30.23 కోట్ల రూపాయలు మంజూరు కాగా కులాల వారీగా ఎస్సీ- 7660, ఎస్టీ- 2825, బీసీ-11,490 ఈబీసీ- 8779, ముస్లిం మైనార్టీ- 3393, కాపు- 2735, క్రిస్టియన్ మైనార్టీ-130 మంది విద్యార్థులు కాగా నరసరావుపేట నియోజకవర్గంలో నరసరావుపేట పట్టణం- 1745, నరసరావుపేట రూరల్- 1799, రొంపిచర్ల మండలం- 1242, మొత్తం 4786 విద్యార్థులకు 4.27 కోట్ల రూపాయలు కాగా, పల్నాడు జిల్లా గాను 37,012 విద్యార్థులకు, 33,843 తల్లుల ఖాతాల్లో 30.23 కోట్ల రూపాయలు చెక్కు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్ కలిసి విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు వివిధ కాలేజ్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూరు ఇసుక రీచ్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గద్దె రామ్మోహన్ రావు



కంచికచర్ల ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి: మండలపరిధిలోనిగని ఆత్కూరు గ్రామం నందు సోమ వా రం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం ఇసుక సత్యాగ్రహం కార్యక్రమంలో భాగంగా విజయ వాడ ఈస్ట్ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మరియు తెదేపా నేతల బృందంతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యఆత్కూరు ఇసుక రీచ్ సందర్శనకు తరలి వెళ్లినారు. ఇసుక రీచ్ వరకు వెళ్లకుండా మ ధ్యలోనే పోలీసులు ఆపినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్రంలో ఈ వైసీపీ ప్రభుత్వంలో ఇసు కను యదేచ్చగా అడ్డగోలుగా రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారన్నారురాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇ సుక దోపిడీని తెలియజేయడానికి "ఇసుక సత్యాగ్ర హంఅనే కార్యక్రమం ద్వారా రాష్ట్ర తెలుగుదేశం పా ర్టీ ఆదేశానుసారం మూడు రోజుల కార్యక్రమంలో భాగం గా ఈ కార్యక్రమానికి వచ్చామన్నారురాష్ట్ర వ్యాప్తం గా పోలీసు శాఖ అన్యాయాలను,అక్రమాలను చేసే వారిని స్వేచ్ఛగా వదిలేసి, ప్రశ్నించే మా పై కేసులు క డతారు ప్రజా వ్యతిరేక విధానాలను తెలిపే మా గొం తుకను నులిమేస్తున్నారన్నారురాష్ట్ర ప్రభుత్వం వెం టనే స్పందించాలి. అక్రమ ఇసుక రవాణాలను ఎక్క డికక్కడ ఉక్కు పాదంతో అణిచివేయాలని మేము గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆధార్ కార్డు- ఓటర్ కార్డు అనుసంధానం..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన పూర్తి అధికారుల బృందం ఏపీలో పర్యటించాలని ఆయన కోరారు. ఏపీలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసి బోగస్ ఓట్లపై విచారణ జరిపించాలని చంద్రబాబు నాయుడు కోరారు. అలాగే వాలంటీర్లతో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని చంద్రబాబు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఢిల్లీ వచ్చానని చెప్పారు. ఒక పార్టీ ఓట్లను తొలగించాలన్న అలోచన, ఇంతవరకు ఏ పార్టీకి రాలేదన్నారు. వైసీపీ చాలా దారుణాలు చేసిందని, వాటన్నింటిని సాక్ష్యాధారాలతో ఈసీకి సమర్పించామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యు రా లు షేక్ ఫాతిమా



నందిగామ ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాస నమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కు మార్ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలుగా నియమితులైన షేక్ ఫాతిమా సోమ వారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఫాతిమాను శాలు వాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు మన్నెం యేసుదాసు చల్లా బ్రహ్మం తదిత రులు పాల్గొన్నారు

## గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాలు



తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం, ఆగస్టు 28, (ప్రజాపాలన న్యూస్) చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రా పురం మండలం పరిధిలోని పుల్లమనాయుడుకండ్రిగ పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. ప్రతి ఇంటికీ వెళ్ళి ఎంతో అప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. స్థానిక ప్రజల నుంచి వచ్చిన సమస్యలు అధికారులతో చర్చించి పరిష్కరించాలని కోరుతున్న హర్షిత్ రెడ్డి. అడగకుండానే అన్నీ ఇస్తూ ఆపదలో అండగా నిలిచే మా అన్నయ్య మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆదరించాలని విజ్ఞప్తి చేసిన హర్షిత్ రెడ్డి

# 'కల్కి'లో ఆ సీక్వెన్స్ హైలైట్ అట



నేషనల్ స్టార్ ప్రభాస్ నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో 'కల్కి 2898 AD%' అనే ఫాంటసీ సైంటిఫిక్ మూవీ చేయబోతున్న సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ లోని వీఎఫ్ఎక్స్ విజువల్స్ సినిమా మొత్తంలోనే హైలైట్ అట. ముఖ్యంగా హిమాలయాల నేపథ్యంలో వచ్చే ఓ యాక్షన్ సీక్వెన్స్ లోని విజువల్స్ కూడా అద్భుతంగా అనిపిస్తాయట. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ తో పాటు లోకనాయకుడు కమల్ హాసన్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. మొత్తానికి పాన్ –ఇండియా చిత్రంగా ఈ సినిమాని మలచడానికి నాగ్ అశ్విన్ బాగా ప్రయత్నాలు చేస్తున్నాడు. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. అన్నట్టు మే 9న కల్కి సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# 'ఖుషి'లో అదిరిపోయే బైక్ స్టంట్




సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ – సమంత కలయికలో శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా సెప్టెంబర్ 1న రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఖుషి టీం ఓ ఇంట్రెస్టింగ్ విషయం చెప్పారు. ఈ మూవీ ఫస్ట్ అఫ్?లో వచ్చే ఓ యాక్షన్ ఫైట్ అదిరిపోతోందని.. బైక్ స్టంట్స్?తో కూడిన ఈ సీక్వెన్స్ నీళ్ల మీద ఉంటుందని.. విజువల్ గా అదిరిపోతోంది అని టీం చెప్పుకొచ్చింది. ఇక ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్ మరియు సాంగ్స్ ప్రేక్షకులను చాలా బాగా అలరించాయి. ఈ సినిమా కథ ఒక మెచ్యూర్డ్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. శివ నిర్వాణ సినిమా అంటేనే హుందాగా ఉండే ప్రేమ కథలకు కేరాఫ్ అడ్రెస్. ఆయన గత చిత్రాలు 'మజిలీ, నిన్ను కోరి'లో హృదయానికి హత్తుకునే ప్రేమ కథలు ఉంటాయి. ఆ తరహాలోనే విజయ్ దేవరకొండ చిత్రం కోసం కూడా మంచి ప్రేమ కథను రాసుకున్నారట శివ నిర్వాణ.

# బాలయ్య భగవంత్ కేసరి.. నో డౌట్ అంతే..!



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం కెరీర్ లో పీక్స్ లో ఉన్నారని చెప్పొచ్చు. అఖండ వీర సింహా రెడ్డి సినిమాలతో తన మాస్ మేనియా కొనసాగిస్తున్న బాలయ్య బాబు త్వరలో భగవంత్ కేసరిగా మరో బ్రహ్మాండం సృష్టించడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బాలకృష్ణ సినిమాపై ఎప్పుడు లేని హంగామా జరుగుతుంది. అనిల్ రావిపుడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న భగవంత్ కేసరి భారీ అంచనాలతో రాబోతుంది. ఈ సినిమాలో బాలయ్య లుక్, గెటప్ అంతా కూడా అదరగొట్టేయబోతుందని టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. బాలయ్య లోని కామెడీ యాంగిల్ ని కూడా ఈ సినిమాలో ఎక్స్ పోజ్ చేయనున్నాడు అనిల్. బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుండగా శ్రీ లీల కూడా సినిమాలో ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది. థమన్ మ్యూజిక్ కూడా ఈ సినిమాకు మెయిన్ హైలెట్ అవుతుందని అంటున్నారు. ఆల్రెడీ హిట్ ఫాంలో ఉన్న బాలయ్య భగవంత్ కేసరితో మరో సూపర్ హిట్ అందుకోవడం పక్కా అనేట్టుగా బజ్ ఉంది. సినిమాపై ఫ్యాన్స్ కూడా ఎలాంటి డౌట్లు పెట్టుకొవనవసరం లేదని చిత్ర యూనిట్ చెబుతున్నారు. బాలయ్య భగవంత్ కేసరి సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. బాలయ్య మార్క్ కమర్షియల్ అంశాలు ఉంటూనే అనీల్ రావిపుడి మార్క్ ఎంటర్టైన్మెంట్ కూడా సినిమాను మరింత క్రేజ్ తెచ్చేలా చేస్తుందని అంటున్నారు. ఆల్రెడీ సంక్రాంతికి వచ్చి సూపర్ హిట్ కొట్టిన బాలకృష్ణ దసరాకి మరో ధమాకా ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు. అక్టోబర్ 15న బాలయ్య భగవంత్ కేసరి రాబోతుంది. సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ ని మెప్పించేలా నందమూరి ఫ్యాన్స్ అందరు అదిరింది అనిపించేలా చేయాలని అనీల్ రావిపుడి పనిచేస్తున్నారు. సినిమాకి ఆల్రెడీ పాజిటివ్ క్రేజ్ ఉండగా టీజర్ మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. త్వరలోనే సినిమా ట్రైలర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ట్రైలర్ తర్వాత ఈ బజ్ డబుల్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ సినిమా తర్వాత బాలయ్య బాబు బాబీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాను 2024 మార్చిలో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటుగా బాలకృష్ణ హోస్ట్ గా అన్ స్టాపబుల్ 3వ సీజన్ కూడా మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నారట. సిల్వర్ స్క్రీన్ మీదే కాదు డిజిటల్ స్క్రీన్ మీద కూడా తనకు తిరుగులేదని అనిపించుకునే ప్రయత్నంలో బాలయ్య బాబు అన్ స్టాపబుల్ గా దూసుకెళ్తున్నారు. అన్ స్టాపబుల్ సీజన్ 3 కూడా త్వరలో మొదలవుతుందని తెలుస్తుంది.

# షూటింగ్ లో మోక్షజ్ఞ.. ఏంటి మ్యాటర్?



నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ సిల్వర్ స్క్రీన్ కు ఎప్పుడు ఎంట్రీ ఇస్తాడా అనే ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చాలా కాలంగా కొడుకును ఇండస్ట్రీలోకి తీసుకు వస్తాను అని బాలయ్య బాబు మాట ఇస్తూ వస్తున్నప్పటికీ కూడా అది ఇప్పటివరకు కూడా కార్యరూపం దాల్చలేదు. మధ్యలో ప్రయత్నాలు అయితే గట్టిగానే జరిగాయి. కానీ ఎందుకో మరి అంచనాలకు తగ్గట్టుగా బాలయ్యకు ఆ ప్రణాళికలు అంతగా నచ్చలేదు. దర్శకులు రచయితలు అందరితోనూ ఇప్పటికే చర్చలు జరుపుతున్నప్పటికీ కూడా అఫీషియల్ గా అయితే ఎలాంటి క్లారిటీ ఇవ్వటం లేదు. ఇక మోక్షజ్ఞ ఫిట్నెస్ విషయంలో కూడా చాలాసార్లు సోషల్ మీడియాలో అనేక రకాల కథనాలు అయితే వైరల్ అయ్యాయి. అసలు మోక్షజ్ఞకు హీరోగా చేయాలని ఉందా లేదా అనే అనుమానాలు కూడా గట్టిగానే వినిపించాయి. ఏది ఏమైనప్పటికీ కూడా మోక్షజ్ఞ తేజ హఠాత్తుగా షూటింగ్లలో కనిపిస్తూ ఫ్యాన్స్ కు అయితే మంచి కిక్ ఇస్తున్నాడు. నందమూరి బాలకృష్ణ అనిల్ రావిపూడి కాంబినేషన్లో కొనసాగుతున్న భగవంత్ కేసరి సినిమా షూటింగ్లో మోక్షజ్ఞతేజ హఠాత్తుగా ప్రత్యక్షమయ్యాడు. అయితే సాధారణంగా కొడుకుకు సంబంధించిన ఫోటోలు చాలా రోజులు లీక్ కాకుండా బాలయ్య బాబు జాగ్రత్తలు తీసుకున్నాడు. ఇక ఇప్పుడు షూటింగ్ కు రావడంతో ఏకంగా అఫీషియల్ ఫోటోలే విడిదల చేశారు. అందులో దర్శకుడు అనిల్ రావిపూడి తో పాటు హీరోయిన్ శిలీలతో కూడా మోక్షజ్ఞ మాట్లాడుతూ కనిపించాడు. స్టైలిష్ గా గాగుల్స్ పెట్టుకొని కనిపించిన మోక్షజ్ఞ హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లుగా ఒక హింట్ ఇచ్చినట్లుగా మాట్లాడుకుంటున్నారు. ఈ ఫోటోలు ఇలా అధికారికంగా రిలీజ్ చేయవలసిన అవసరం వచ్చింది అంటే ఏదో ఉన్నట్లే అనే విధంగా ఫ్యాన్స్ కూడా పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక బాలకృష్ణ గతంలో అయితే కొడుకును తన దర్శకత్వంలోనే పరిచయం చేస్తాను అని అన్నారు. అది కూడా ఆదిత్య 369 సీక్వెల్ ఆదిత్య 999 కథతోనే వారసుడు ఎంట్రీ ఉంటుంది అని కూడా అన్నారు. కానీ ఆ ప్లాన్ కూడా ఇప్పుడు ఎంతవరకు వచ్చింది అనే విషయంలో క్లారిటీ లేదు. మరి బాలయ్య బాబు కొడుకు విషయంలో నెక్స్ట్ ఎలాంటి అప్డేట్ ఇస్తారో చూడాలి.

# స్కంద..బోయ బజ్ బాగానే ఉంది కానీ..




బోయపాటి దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా చేస్తున్న మొదటి సినిమా స్కంద సెప్టెంబర్ 15వ తేదీన గ్రాండ్ గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా ఎలా ఉంటుంది అనే విషయంలో బోయపాటి పెద్దగా సస్పెన్స్ అయితే క్రియేట్ చేయలేదు. పక్క ఊర మాస్ ఎలిమెంట్స్ ఉంటాయి అని ఫస్ట్ లుక్ తోనే క్లారిటీ ఇచ్చేసాడు. ఇక ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ కూడా మాస్ ఎలిమెంట్స్ తోనే హైలెట్ చేశారు. అందులో విలన్స్ ను హీరో ఊచకోత కోయడం గట్టిగానే వైరల్ అవుతుంది. బోయపాటి స్టైల్ ఎలా ఉంటుందో మరోసారి వెండితెరపై కనిపించబోతోంది అని అర్థమవుతుంది. అయితే అంతా బాగానే ఉంది కానీ బోయపాటి బాలయ్య బాబుతో ఇలాంటి ఊరమాస్ సినిమాలు చేసే బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకున్నాడు. కానీ మిగతా హీరోలతో మాత్రం ఆయన అనుకున్నంత స్థాయిలో అయితే సెన్సేషన్ క్రియేట్ చేయలేదు. అల్లు అర్జున్ తో మాత్రం సరైనోడుతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. అయితే సింహ లెజెండ్ అఖండ సినిమాలకు ఉన్న ఫ్యాన్ బేస్ మాత్రం చాలా డిఫరెంట్ గా ఉంటుంది. బోయపాటి అంటేనే బాలయ్య కాంబినేషన్ అనేలా ఆ సినిమాలు గుర్తుచేస్తాయి. అయితే ఇప్పుడు స్కంద ట్రైలర్ కు రెస్పాన్స్ అయితే గట్టిగానే వచ్చినట్లు అర్థమవుతుంది. 24 గంటల్లోనే రెండు పదుల మిలియన్ల వ్యూవ్స్ దాటిన ఈ ట్రైలర్ మార్కెట్లో కూడా మంచి డిమాండ్ అయితే ఏర్పరచుకోబోతున్నట్లు తెలుస్తోంది. కానీ ఈ తరహా మాస్ కంటెంట్ మరి టూ మచ్ అయితే మాత్రం బాక్స్ ఆఫీస్ వద్ద దారుణమైన పరిస్థితిని కూడా ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఇటీవల కాలంలో ప్రముఖ దర్శకులు కూడా కమర్షియల్ ఫార్మాట్ లో డిజాస్టర్ అందుకుంటే చాలా దారుణంగా నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇక బోయపాటి వీలైనంతవరకు మాస్ ఎలిమెంట్స్ తోనే సినిమాను కాపాడాలని చూస్తాడు. స్కంద ట్రైలర్ చేసిన తర్వాత రొటీన్ బోయపాటి ఫార్ములా అనే విధంగా కామెంట్స్ కూడా వచ్చాయి. కానీ ట్రైలర్ కు మాత్రం వ్యూవ్స్ అయితే గట్టిగానే వచ్చాయి. ఇక ఒక వైపు నెగిటివ్ కామెంట్స్ మరోవైపు ట్రైలర్ కు అద్భుతమైన స్పందన, ఈ తరహా వాతావరణంలో సినిమా కంటెంట్ క్లిక్ అయితేనే బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ వస్తాయివ్ మరి బోయపాటి వెండితెరపై ఎలాంటి కంటెంట్ ను చూపిస్తాడో చూడాలి.

# 'భగవంత్ కేసరి'కి డబ్బింగ్ చెప్పాడా ?




సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో భగవంత్ కేసరి సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాలో బాలయ్య తెలంగాణ మాండలికంలో డైలాగ్ లు చెప్పబోతున్న సంగతి తెలిసిందే. బాలయ్య పై ఇప్పటివరకు షూట్ చేసిన పార్ట్ కి ఎడిటింగ్ పూర్తయిందని, బాలయ్య తన పాత్రకు డబ్బింగ్ కూడా చెప్పాడని.. డైలాగ్స్ అన్ని అద్భుతంగా వచ్చాయని.. సినిమా మొత్తంలోనే బాలయ్య డైలాగ్స్ మెయిన్ హైలైట్ గా ఉంటాయని తెలుస్తోంది. అన్నట్టు బాలయ్య పాత్ర ఎంత పవర్ ఫుల్ గా ఉన్నా.. బాలయ్య పాత్ర తాలూకు ఆలోచనలు, యాక్టివిటీస్ చాలా సరదాగా సాగుతాయట. అలాగే ఈ సినిమాలో ఫాదర్ – కూతురు మధ్య ఓ ఎమోషనల్ ట్రాక్ కూడా ఫుల్ ఎంటర్ టైన్ గా ఉంటుందని తెలుస్తోంది. మొత్తానికి అనిల్ రావిపూడి – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాలో శ్రీలీల బాలయ్య బాబుకి కూతురిగా నటిస్తోంది. ఇక బాలయ్యకి విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ను తీసుకున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.